పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 183 శుక్రవారం 17-4-2026 పేజీలు 12 వెల 5/-

# ఏ రాష్ట్రానికీసీట్ల శాతం తగ్గదు!

**కోటాను వ్యతిరేకిస్తే మహిళా ప్రపంచం క్షమించదు.. మీరే నష్టపోతారు.. విపక్షాలకు ప్రధాని హెచ్చరిక**

**చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్, లోక్‌సభ నియోజకవర్గాలు 50 శాతం పెంపు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం**


**తెలంగాణ, ఏపీ, తమిళనాడుకు తలా 0.05 శాతం అదనం**

**లోక్‌సభకు వివరించిన హోంమంత్రి అమిత్‌షా**

**12 గంటల చర్చ.. నేటి సాయంత్రం 4 గంటలకు ఓటింగ్**

**బిల్లు ప్రవేశపెట్టినప్పుడూ ఓటింగ్‌కు పట్టుబట్టిన విపక్షం**

**104 మంది గైర్హాజరు.. తేలిగ్గా నెగ్గిన సర్కారు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16**
మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే మహిళా ప్రపంచం క్షమించదని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలను హెచ్చరించారు. లోక్‌సభ సీట్లను పెంచడం వల్ల రాష్ట్రాలకు ప్రస్తుతం లభించే సీట్ల శాతంలో ఎలాంటి మార్పు ఉండదని ప్రధాని హామీ ఇచ్చారు. అన్ని రాష్ట్రాలకూ లోక్‌సభలో 50 శాతం సీట్లు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు గతంలో కంటే ఎక్కువ శాతం సీట్లు లభిస్తాయని కేంద్ర హోంమంత్రి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు 25 నుంచి 38కి, తెలంగాణకు 17 నుంచి 26కు పెరుగుతున్నాయని సభాముఖంగా వెల్లడించారు. లోక్‌సభలో గురువారం చరిత్రాత్మకమైన మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లులపై ప్రతిపక్షాల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రయత్నించారు. దాదాపు 12 గంటల పాటు ఈ బిల్లులపై చర్చ జరిగిన తర్వాత శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కీలకమైన ఓటింగ్ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ బిల్లులను ప్రవేశపెట్టిన తర్వాత మోదీ, అమిత్‌షాలతో పాటు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంకాగాంధీ, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్, డీఎంకే నేత ఎ.రాజా, తెలుగుదేశం ఎంపీ బైరెడ్డి శబరి, శివసేన(యూబీటీ) నేత, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ప్రసంగించారు.

**మహిళలు గమనిస్తున్నారు**
మహిళా బిల్లును తిప్పిగొట్టేందుకు ప్రతిపక్షాలు దురుద్దేశ పూరితంగా వ్యవహరిస్తే మహిళలు గమనిస్తున్నారన్న విషయం మరిచిపోరాదని ప్రధాని మోదీ హెచ్చరించారు. డీలిమిటేషన్‌ను ఉత్తర దక్షిణ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఉపయోగించుకోవడం సరైనది కాదని అన్నారు. లోక్‌సభలో సీట్ల పెంపు తర్వాత అన్ని రాష్ట్రాలకు లభించే సీట్ల శాతంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్‌ను ఇంకెంత మాత్రం జాప్యం చేయకూడదని, ఇప్పటికే వారికి చాలా అన్యాయం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాలు, ఏవో నెపాలు చూపిస్తూ మహిళలను మోసం చేయరాదని విజ్ఞప్తి చేశారు. బిల్లు ఆమోదం పొందితే ఘనత దక్కించుకోవాలని తాను భావించడంలేదని, ఆమోదం పొందకపోతేనే తనకు ప్రయోజనకరమని అన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అందరూ ఆమోదిస్తే వార్తా పత్రికల్లో అందరి ఫోటోలు తన ఖర్చుతో వేయిస్తానని చెప్పారు. ఈ నిర్ణయం వల్ల ఎవరి పట్లా అన్యాయం కానీ వివక్ష కాని జరగదని హామీ ఇచ్చారు. ఉద్దేశం మంచిదైనప్పుడు పదాలతో ఆడుకోకూడదని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. మహిళా కోటాలో ఓబీసీలకు వాటా డిమాండ్‌పై ప్రధాని మోదీ స్పందిస్తూ, తాను కూడా ఓబీసీనేనని, రాజ్యాంగ ప్రకారం అందరికీ న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. లోక్‌సభ సీట్ల పెంపు, మహిళలకు రిజర్వేషన్ గురించి తాము ముందుగానే ఆలోచించామని, అందుకే అందరికీ చోటు కల్పించేందుకు కొత్త పార్లమెంట్‌ను విశాలంగా నిర్మించామని అన్నారు.

**దక్షిణాది రాష్ట్రాలకే లాభం**
డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు లాభమే తప్ప ఎలాంటి నష్టం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. దక్షిణాదిలో ఉన్న జనాభా కంటే ఎక్కువ సీట్లు లభిస్తాయని, ఎక్కడ అన్యాయం జరుగుతుందో చె ప్పాలని నిలదీశారు. తాము అన్ని రాష్ట్రాలకు దాదాపు 50 శాతం మేరకు సీట్లు పెంచాలని నిర్ణయించినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 129 మంది సభ్యులున్నారని, వారి సంఖ్య 195 సీట్లకు పెరుగుతుందని వివరించారు. లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యం 23.76 శాతం నుంచి 23.97 శాతానికి(0.21 శాతం) పెరుగుతుందన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణ లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కు, కర్ణాటక సీట్లు 28 నుంచి 42కు, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి, కేరళ సీట్లు 20 నుంచి 30కి పెరుగుతాయని వివరించారు. ఏపీకి 4.6 శాతం నుంచి 4.65 శాతానికి(0.05 శాతం అదనం), తెలంగాణకు 3.13 శాతం నుంచి 3.18 శాతానికి(0.05 శాతం అదనం) తమిళనాడుకు 7.18 శాతం నుంచి 7.23 శాతానికి(0.05 శాతం అదనం) వాటా పెరుగుందని వివరించారు. కర్ణాటకకు 5.15 శాతం నుంచి 5.14 శాతానికి (0.01 శాతం తక్కువ) కేరళకు 3.68 శాతం నుంచి 3.67 శాతానికి(0.01 శాతం తక్కువ) వాటా అత్యంత స్వల్పంగా తగ్గుతుందని హోంమంత్రి చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల వాటా 23.76 శాతం నుంచి 19 శాతానికి తగ్గుతుందని విపక్షాలు ప్రచారం చేశాయని, తాము 24 శాతానికి పెంచుతున్నామని చెప్పారు. తాము కులగణనను వ్యతిరేకిస్తున్నామన్నది సరైంది కాదని, జనగణనలో భాగంగా కులగణన కూడా చేస్తామని ప్రకటించారు. ఏ ప్రాంతానికీ సీట్ల విషయంలో నష్టం జరగదని చెప్పారు. కావాలంటే కేజీ పిల్లలకు కూడా అర్థమయ్యే విధంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# రాహుల్‌ను మించిపోయిన రేవంత్


**కాంగ్రెస్ ఎంపీలకు ఆయనే డైరక్షన్ ఇస్తున్నారు**

**బీఆర్ఎస్‌తోపొత్తు ప్రసక్తే లేదు: రాంచందర్‌రావు**




**హైదరాబాద్, చందానగర్, ఏప్రిల్ 16**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని మించిపోయారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. గురువారం పార్లమెంట్ గ్యాలరీలో కూడా కూర్చొన్న రేవంత్.. రాహుల్ గాంధీని మాట్లాడనియ్యలేదని, కాంగ్రెస్ ఎంపీలకు కూడా దిశానిర్దేశం చేస్తున్నారని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన రాంచందర్‌రావు.. రాహుల్, రేవంత్‌కు సంబంధించిన ఓ కార్టూన్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.."రాహుల్ కుర్చీలో తాను కూర్చున్నట్లు రేవంత్ భావిస్తున్నట్లుంది. కాంగ్రెస్‌లో జాతీయనేతగా ఎదిగిపోయానని అనుకుంటున్నారు.. డీలిమిటేషన్ ప్రక్రియలో జీఎస్‌డీపీ, దక్షిణాదికి అన్యాయమంటూ కొత్త అంశాలను మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీలకు ఆయనే డైరక్షన్ ఇస్తున్నారు. రాహుల్‌ను రేవంత్ మాట్లాడనీయడం లేదు. రాహుల్‌కు సబ్జెక్టు తెలియక మాట్లాడడం లేదా? లేక రేవంత్‌కు ఎక్కువ సబ్జెక్టు తెలిసి మాట్లాడుతున్నారో తెలియదు" అని ఎద్దేవా చేశారు. జీఎస్‌డీపీ ప్రాతిపదిక సీట్లు పెంచాలన్న సీఎం రేవంత్ ప్రతిపాదనను తప్పుబట్టారు. మందుబాబులను పెంచి పోషించి రెవెన్యూ పెంచుకుని, జీఎస్‌డీపీ పెరిగిందంటూ దాని ఆధారంగా సీట్లు పెంచమంటారా? అని రేవంత్‌ను నిలదీశారు. రాష్ట్రంలో కులగుణన ప్రక్రియ అసంపూర్తిగా జరిగిందన్న రాంచందర్‌రావు.. ముస్లింల జనాభాను ప్రభుత్వం తక్కువగా వెల్లడించిందని ఆరోపించారు. ఇక, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ ఎంపీ లక్ష్మణ్ లక్ష్యంగా పార్టీలో కొందరు చేస్తున్న ఆరోపణలపైనా రాంచందర్‌రావు స్పందించారు. వారిద్దరిపై ప్రేమ ఉంది కాబట్టే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో స్థానిక సర్దుబాటు మాత్రమే జరిగిందని, ఆ పార్టీతో పొత్తు ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కాగా, పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని చందానగర్‌లో నిర్వహించిన నారీశక్తి వందన్ పాదయాత్రలో రాంచందర్‌రావు పాల్గొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు
# హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 16**
పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌లపై మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని సంబంధిత ఎమ్మెల్యేలకు గురువారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ తరపున గెలిచి, కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, కాలె యాదయ్య, కడియం శ్రీహరి, బండ్ల కష్ణమోహన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకటరావు, సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డిలపై దాఖలైన అనర్హత పిటిషన్‌లను కొట్టివేస్తూ స్పీకర్ తీర్పును వెలువరించారు. దీనిని సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జి.జగదీశ్‌రెడ్డి, కె.పి.వివేకానంద, కె.సంజయ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీహెచ్.ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు దాఖలు చేసిన 10 పిటిషన్‌లపై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌ల బెంచ్ గురువారం విచారణ చేపట్టింది. కౌంటర్ల దాఖలుకు మూడు వారాల సమయం ఇస్తూ విచారణను జూన్ 6కు వాయిదా వేసింది.

# ప్రజాస్వామ్యంపై కేంద్రం ప్రత్యక్ష దాడి

**ఇప్పటిదాకా ఈసీ, న్యాయవ్యవస్థ, మీడియాను అణిచివేస్తూ పరోక్ష దాడి చేసింది**

**చాణక్యుడు జీవించి ఉంటే ఇది చూసి మ్రాన్పడిపోయేవాడు: ప్రియాంక**

**జనగణనను ఆలస్యం చేయటానికే సవరణలు: అఖిలేశ్ యాదవ్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:**
ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, మీడియాను అణిచివేస్తూ ప్రజాస్వామ్యంపై పరోక్ష దాడి చేస్తూ వచ్చిన కేంద్రప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా ప్రత్యక్ష దాడికి దిగిందని కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ ఆరోపించారు. ముగ్గురు సభ్యులతో ఏర్పాటయ్యే పునర్విభజన కమిషన్.. రాష్ట్రాల తలరాతను, పార్లమెంటులో వాటి ప్రాతినిధ్యాన్ని నిర్ణయించటం ఏమిటన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో ఎందుకు ముడిపెట్టారని, ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్ల ఆధారంగానే ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. మహిళా బిల్లుకు తమ మద్దతు కొనసాగుతుందని, అయితే, ప్రభుత్వ ఉద్దేశాలపైనే సందేహంగా ఉందని చెప్పారు. అధికారపక్షం ప్రవేశపెట్టిన మూడు బిల్లులపై లోక్‌సభలో గురువారం జరిగిన చర్చ సందర్భంగా కేంద్రంపై ప్రియాంక నిప్పులు చెరిగారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందితే దేశంలో ప్రజాస్వామ్యం అంతమైనట్లేనని చెప్పారు. మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని, అయితే, చర్చ దానిపై కాదని, ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిన తీరుపైనే చర్చ జరుగుతోందని ప్రియాంక స్పష్టం చేశారు. '2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభలో సీట్లు 850కి పెరుగుతాయని చెబుతున్నారు. దాంట్లో 33 శాతం మహిళలకు కేటాయిస్తామంటున్నారు. పైకి చూస్తే ఇదంతా బాగానే ఉన్నట్లు ఉంటుంది. కానీ, లోపల రాజకీయ కోణాలు న్నాయి. ముగ్గురు సభ్యులతో ఏర్పాటయ్యే పునర్విభజన కమిషన్ రాష్ట్రాల తలరాతను, వాటి ప్రాతినిధ్యాన్ని నిర్ణయించబోతోంది. ఇది దేశ ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడే' అని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్‌పై ఘనమైన మాటలు చెబుతూ మరోవైపు ఓబీసీల హక్కులను లాగేసుకుంటున్నారని, వచ్చే ఎన్నికల నాటికి చిన్న రాష్ట్రాల ప్రభావం లేకుండా వ్యవస్థలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ముక్కలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మొత్తం పథకం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాదేనని ప్రియాంక విమర్శించారు. దీనిపై సభలో ఉన్న అమిత్‌షా నవ్వులు చిందించటంతో.. 'మీరు నవ్వుతున్నారు. కానీ, చాణక్యుడు జీవించి ఉంటే మీ కుటిల రాజకీయాల్ని చూసి మ్రాన్పడిపోయేవారు. ఈ విషయం మీరు కూడా ఒప్పుకుంటారు' అంటూ ప్రియాంక వ్యాఖ్యానించారు. ఓవైపు పలు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న సమయంలో పార్లమెంటు సమావేశాలు నిర్వహించటం ప్రభుత్వ పథకంలో భాగమని, దాంట్లో భాగంగానే అఖిలపక్ష భేటీ కూడా జరపలేదని, సమావేశాలకు కేవలం ఒక్కరోజు ముందే బిల్లుల ప్రతులను ప్రతిపక్షాలకు అందజేశారని తెలిపారు.

# బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాల్సిందే

**- బీసీ మహిళల ప్రాతినిధ్యం లేని బిల్లును ఒప్పుకోం - కులగణన తర్వాతే డీలిమిటేషన్ అమలు చేయాలి**

**- ఢిల్లీలో బీసీ మహిళల పోరు దీక్షలో నేతల హెచ్చరిక**




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16**
బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, ఆ తర్వాతే మహిళా బిల్లుకు ఆమోదం తెలపాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, ఓబీసీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని సంయుక్తంగా డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ జంతర్‌మంతర్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మణిమంజరి అధ్యక్షతన గురువారం బీసీ మహిళల పోరు దీక్ష నిర్వహించారు. దీక్షకు ఎంపీలు బీద మస్తాన్‌రావు, అంబికా లక్ష్మీనారాయణ, వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్, వి.హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళా బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం బీసీలను మరో 80 సంవత్సరాలు రాజకీయంగా ఎదగకుండా కుట్ర చేస్తోందని ఆరోపించారు మహిళా బిల్లులో జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకపోతే దేశంలో అగ్గి పుట్టిస్తామని, భారత్ బంద్ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. రాజకీయ పార్టీల డిమాండ్లను, దేశంలోని 40 కోట్ల మంది బీసీ మహిళల ఆకాంక్షలను ప్రధాని మోదీ గౌరవించి, బీసీ మహిళలకు అండగా నిలబడాలని ఆయన కోరారు. కులగణన చేస్తామని మాట ఇచ్చి నేడు జరుగుతున్న దేశవ్యాప్త జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించకపోవడం, 2011 జనాభా లెక్కల ప్రతిపదికన కేంద్రం ముందుకు సాగడం బీసీల గొంతు కోయడమేనని ధ్వజమెత్తారు. కులగణన తర్వాతే డీలిమిటేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఎంపీలు బీద మస్తాన్ రావు, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ పార్టీ ఎన్డీఏలో భాగమైనప్పటికీ, బీసీల తరపున పోరాడుతామని తెలిపారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించే విషయమై చంద్రబాబుతో మాట్లాడుతామన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షుడు కేసిన శంకరరావు మాట్లాడుతూ బీసీలపై వివక్ష చూపడం మోదీకి తగదని అన్నారు. బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు మణి మంజరి, బీఆర్ఎస్ నేత దాసరి ఉష మాట్లాడుతూ మహిళా బిల్లుపై ఉన్న చిత్తశుద్ధి బీసీ మహిళల సబ్ కోటాపై ఎందుకు లేదని కేంద్రాన్ని నిలదీశారు బీసీ మహిళలకు సబ్ కోటా సాధించే వరకు ఢిల్లీలోనే ఉంటామని, అవసరమైతే పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ప్రపంచవ్యాప్తం
# 'మేడిన్ తెలంగాణ'

**అమెరికాకు దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామిగా తెలంగాణ: మంత్రి దుద్దిళ్ల**




**హైదరాబాద్, ఏప్రిల్ 16**
రాకెట్ల నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడి భాగాల నుంచి శాటిలైట్ల వరకు అన్నింటా.. 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తమైందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళు తున్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని గురువారం సచివాలయంలో జరిగిన అమెరికాకు చెందిన నేషనల్ కాలేజ్ వార్ బృంద సభ్యులతో జరిగిన సమావేశంలో కోరారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎ?సఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్‌డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏర్రోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ తొలి స్థానంలో నిలిచిందన్నారు. పెట్టుబడులతో పాటు సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని తెలిపారు. 'తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చ్టసందుకు సిద్ధం. భవిష్యత్తులో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా - తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారం పెంపుదలకు చొరవ చూపుతాం' అని స్టట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి గ్లోబల్ కేపబుల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి 'ప్రోటోల్యాబ్స్ టెక్నాలజీస్' ముందుకు వచ్చిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంత్రితో సమావేశమైన ప్రోటోల్యాబ్స్ ప్రతినిధి బృందం తమ విస్తరణ కార్యక్రమాలను వివరించారు.

# తెలంగాణ ఉద్యమ కారులారా ఏప్రిల్ 18 న ఛలో హైదరాబాద్

**రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**డాక్టర్ పాలకుర్తి కృష్ణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్**



మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాలయాపన చేయడం సరైంది కాదని వెంటనే హామీలు అమలు చేసి ఉద్యమ కారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు గురువారం స్థానిక బికే బజార్ లో గల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయం నందు మలిదశ ఉద్యమ కారులు కేళోతు రవిచంద్ర చౌహాన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు రూ. 25 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు రవాణా సౌకర్యాలు కోసం ఉపయోగ పడే విధంగా ఇస్తాం అని చెప్పి ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులతో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు మారోజు వీరన్న ప్రాంగణం మర్రి కృష్ణ రెడ్డి పంక్షన్ హాల్ తార్నాక నందు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం అధిక సంఖ్యలో ఉద్యమ కారులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బహుజన కార్మిక సంఘం తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు తోటపల్లి శ్రీను, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మతోట రోజా, ఖమ్మం నగర అధ్యక్షురాలు బొడ్డు గ్లోరీ, మలిదశ ఉద్యమ కారులు మహిళ నాయకురాలు కొప్పుల నాగమణి, జంగిలి అహల్యారాణి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి.మరియకుమారీ, ఉద్యమ కారుల ఫోరం పాలేరు నియోజకవర్గం మహిళ కన్వీనర్ కొమ్ము లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మేడగుర్తి పద్మ వతి, ఉద్యమ కారుల ఫోరం జిల్లా కార్యదర్శి కొమ్ము ఉపేందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పాలేరు ఇంచార్జ్ ఎదురుగట్ల చిట్టి మల్లు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను విచారించడానికి ఖమ్మం రండి

**ఎన్ఐ ఎ సంస్థకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యదర్శి పోటు రంగారావు లేఖ**

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం : తనను విచారించడానికి ఖమ్మం రావలసిందిగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఎ) అధికారులను ఆహ్వానించారు. ఈమేరకు ఆయన హైదరాబాద్ ఎన్ ఐ ఏ అధికారులకు ఓ లేఖ రాశారు. ఈనెల 22వ తేదీన విచారణకు తాను ఖమ్మంలో అందుబాటులో ఉంటానని ఎన్ ఐ ఎ అధికారులకు సమాచారమిస్తూ రంగారావుకు ఈ లేఖను పంపారు. పోటు రంగారావుకు ఈనెల 2వ తేదీన ఎన్ ఐ ఎ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. పోటు రంగారావుపై దేశద్రోహం, ఉపా కేసు ఉందని, ఈనెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో ఎన్ ఐ ఎ పేర్కొంది. సి ఆర్ పి సి లోని 160 సెక్షన్ కింద ఆయా నోటీస్ జారీ చేశారు. గత నవంబర్ 26వ తేదీన హైదరాబాద్ ఎన్ఐఏ పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం.. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 152, యు ఎ (పి) యాక్ట్ లోని సెక్షన్ 13, 39 కింద కేసు నమోదైనట్లు నోటీసులో పేర్కొన్నారు. ఒకవేళ తాము పేర్కొన్న స్థలానికి విచారణకు హాజరు కాలేనిపక్షంలో, ప్రత్యామ్నాయ స్థలంపై తమకు ఈనెల 15వ తేదీలోగా సమాచారం అందించాలని ఎన్ ఐ ఏ అధికారులకు రంగారావుకు జారీ చేసిన నోటీసులో కోరారు. ఈ నేపథ్యంలోనే తాను విచారణకు సిద్దంగా ఉన్నానని, ఈనెల 22వ తేదీన ఖమ్మంలో అందుబాటులో ఉంటానని పోటు రంగారవు ఎన్ ఐ ఎ అధికారులకు లిఖితపూర్వకంగా లేఖ రాస్తూ సమాచారం అందించారు.

# పకడ్బందీగా ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక మండల సభ ఇల్లంతకుంటలో నిర్వహణ**

**అంగన్వాడీలకు ఆక్వా గార్డ్ యంత్రాల పంపిణీ - దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత - ఆకట్టుకున్న వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. లిప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు

**11,756 మందికి ఇందిరమ్మ చీరలు.**

రైతు భరోసా లబ్ధిదారులు మొత్తం 17,883 మందికి, రైతు రుణ మాఫీ 5,745 మందికి, మొత్తం 593 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 185 మంది ఇండ్లు పూర్తి అయ్యాయని 408 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని ఎంపీడీఓ శశికళ తెలిపారు. మహాలక్ష్మి కింద 8,985 మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 9,572 కుటుంబాలకు అందుతుందని 77 మందికి సన్నరకం వరి బోనస్ అందిందని వివరించారు. చేయూత పెన్షన్స్ 7,915 మందికి అందుతుందని, మండలంలో నూతనంగా 1,974 మందికి తెల్లరేషన్ కార్డులు పొందారని తెలిపారు 771 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పంపిణి చేశామని వెల్లడించారు. ఇందిరమ్మ మహిళా శక్తి కింద 508 మందికి బ్యాంక్ లింకేజీ రుణాలు, ఇందిరమ్మ చీరలు 11,756 మందికి చీరలు పంపిణీ చేశామని ఎంపీడీఓ శశికళ వెల్లడించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో నూతన రేషన్ కార్డులు 23,131 మంజూరు చేశామని, రూ. 500లకే ఇప్పటిదాకా 3,91,247 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటిదాకా 1,648 ఇండ్లు పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జాబితాలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే 1,25,855 మందికి రైతు భరోసా అందిందని, 46,492 మందికి రుణమాఫీ అయిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు చేయించామని వెల్లడించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు .ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని 42 గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు ఎప్పుడైనా యుద్దాలు, రోగాలతో ఎక్కువ మంది చనిపోతారని అందరూ భావిస్తారని, కానీ గత ఏడాది దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని 1,70,000 మంది మృతి చెందారని గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచిం...

# గరిడేపల్లి మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్16)




తెలంగాణ రైతు సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షులుగా రాయిరాల శ్రీనివాస్, కార్యదర్శిగా తేనెల సోమయ్య, ఉపాధ్యక్షులుగా సారెడ్డి సైదిరెడ్డి,మరో సహాయ కార్యదర్శిగా గంట వెంకటేశ్వర్లు,మరోసారి కార్యదర్శిగా దుంతగాని లక్ష్మయ్య కమిటీ సభ్యులు పందిరి వీరారెడ్డి జుట్టు కుంట వీరస్వామి గూడెపు సైదులు అనంత చంద్రయ్య ఆవుల సైదులు చింతకుంట్ల వెంకటరెడ్డి 13 మంది తోటి కమిటీ నూతనంగా తన కోనాయిగూడెం జరిగిన సభలో ఎన్నికైనట్లు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, తెలిపారు.

# సిఓఈ ఇంటర్ ప్రవేశ పరీక్ష 19న ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో 99.78% ఉత్తీర్ణత - ఐటిడిఏ పీఓ రాహుల్.

భద్రాచలం,ఏప్రిల్ 16(మీడియా టుడే):



భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే జూనియర్ కళాశాలల ప్రతిభ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష ఈనెల 19న నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. పరీక్షకు అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. గత నెల 16 నుంచి ఈనెల 7 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఈనెల 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో సమయానికి హాజరుకావాలని కోరారు.

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన పీఓ.**


గిరిజన సంక్షేమ శాఖ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఖమ్మం రీజియన్‌లో సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ నమోదైంది. మొత్తం 455 మంది విద్యార్థుల్లో 454 మంది ఉత్తీర్ణులై 99.78% ఫలితాన్ని సాధించారు. బాలికలు 225 మంది పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితం సాధించగా, బాలురు 230 మందిలో 229 మంది పాసై 99.57% సాధించారని ఐటిడిఏ పిఓ తెలిపారు.గండుగులపల్లి, పాల్వంచ, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, టేకులపల్లి, గుండాల, సింగరేణి పాఠశాలల్లో ఈ ఫలితాలు నమోదయ్యాయి. ఏడు పాఠశాలలు 100% ఫలితాన్ని నమోదు చేయగా, ఒక పాఠశాల 98.25% సాధించింది. అత్యుత్తమ మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులను పీఓ ప్రత్యేకంగా అభినందించారు.

# కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి బాగోతం

**నిబంధనలకు వ్యతిరేకంగా భూమి బదలాయింపు**

**తనకు అధికారులు అన్యాయం చేశారని బాధితుడు జహీర్ అహ్మద్ ఆవేదన**

**గతంలో కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి ఆపరేటర్ గా పనిచేసి టర్మినేట్ అయిన ఓ ఉద్యోగి ఈ దందలో కీలకపాత్ర అని బాధితుల ఆరోపణ.**



**కోదాడ, ఏప్రిల్ 16 (మీడియా టుడే)–:**

కోదాడ మండలం ద్వారకుంట రెవెన్యూ పరిధిలోని 134 సర్వే నెంబర్ లో గల ఐదు ఎకరాల రెండు గుంటల భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు కోదాడకు చెందిన జలీల్ నాయక్ పేరు పైకి మార్చారని బాధితుడు జహీర్ అహ్మద్ బుధవారం కోదాడ ఆర్టీవో కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపి విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. తన తల్లి అహ్మద్ ఉన్నిసా బేగం పేరా ఈ భూమి ఉందని గత ఏడాది జులైలో సెల్ కం జిపిఏ డాక్యుమెంటు తో ఈ భూమిని నాలా కన్వర్షన్ మూటేషన్ చేశారని వాపోయాడు. ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే టర్మినేట్ అయిన ధరణి ఆపరేటర్ వెంకయ్య, ఈ దందాలో కీలక వ్యక్తి అని ఆరోపించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు ఒకరు ఎమ్మార్వో పైకి ఒత్తిడి తీసుకువచ్చి వీరికి సహకరించారని తెలిపారు. ఇట్టి భూమి పంచనామా సైతం అర్ ఐ జగదీష్ భూమి వద్దకు వెళ్లి ప్రక్కన రైతులతో కాకుండా వారికి అనుకూలమైన వ్యక్తులతో సాక్షిగా సంతకాలు చేయించి పంచనమా చేశారని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ముడుపులు తీసుకొని రిపోర్టు ఇచ్చారని ఆరోపించారు. ఇదే విషయమై తనకు న్యాయం జరగాలని లోకాయుక్తను ఆశ్రయించానని బాధితులు వాపోయాడు. స్థానిక ఎమ్మార్వో వాజీద్ అలీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి భూమిని తమకు కాకుండా చేశాడని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తమకు న్యాయపరంగా చెందల్సిన భూమిని అప్పగించి అక్రమంగా భూమిపై హక్కులు కల్పించిన ఎమ్మార్వో, ఆర్ ఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తన తల్లి 2010లో మృతి చెందినదని కాగా 2006లో జిపిఏ చేసిందని తెలిపారు. చనిపోయిన తర్వాత 2025 జూలైలో అధికారులు జిపిఏతో అన్యాయంగా ముటేషన్ చేశారని తెలిపారు. వ్యక్తి చనిపోయిన తర్వాత జిపిఏ చెల్లదని అధికారులకు తెలిసిన ముడుపులతో చేశారని ఆరోపించారు..

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణకు పరమేశ్వర్ రెడ్డికి ఆహ్వానం

**ఏప్రిల్ 19న శ్రీరస్తు కన్వెన్షన్‌లో ఘనంగా కార్యక్రమం**

**ప్రెస్ క్లబ్ కార్యక్రమాలకు పూర్తి మద్దతు ఇస్తానన్న పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, ఏప్రిల్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్) డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈనెల 19వ తేదీన ఉప్పల్ భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పరమేశ్వర్ రెడ్డి నివాసంలో క్లబ్ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉప్పల్ చరిత్రలో మొదటిసారిగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి డైరీ ఆవిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్లబ్‌కు అన్ని వర్గాల మద్దతు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమెంటెట్ కోట సీఎం రేవంత్ రెడ్డి

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం**

**పేదల ఇల్లు కూలగొట్టటమే కాంగ్రెస్ పతనానికి నాంది - మాజీ మంత్రి పువ్వాడ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఏప్రిల్ 19 న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పేమెంట్ కోటలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటా వచ్చానని ప్రగల్బాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని విమర్శించారు. బుధవారం వైరాలోని స్థానిక కట్టా నరసింహారావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నార ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియజేయాలన్నారు. ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 8 20 మందికి కేవలం 310 ఇల్లు మాత్రమే కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు 33% మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు. దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి వాటి కనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జననే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ వనమా విశ్వేశ్వరరావు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు,అప్పం సురేష్,కొణిజర్ల మండలం అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,మాదినేని సునీత, దుర్గాప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ జన జాగరణ జాతర పోస్టర్ విడుదల

**- చిల్కానగర్‌లో పాపన్న విగ్రహం వద్ద కార్యక్రమం**

**- ఏప్రిల్ 19న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జాతర విజయవంతం చేయాలని పిలుపు**



**ఉప్పల్, ఏప్రిల్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్‌లో మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా పాపన్న విగ్రహం వద్ద బీసీ జన జాగరణ జాతర పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బీసీ జన జాగరణ జాతర కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాసులు, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ ఉద్యమ నాయకుడు నేర్దం భాస్కర్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో అంబటి జగదీష్ ముదిరాజ్, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, పుప్పాల వెంకటేశ్వర్లు, జరిపోతుల నాగరాజు గౌడ్, దేవసాని బాలచందర్, జల్లి మోహన్, షేక్ మదర్ అల్తాఫ్, దన్ సాగర్, చంద్రశేఖర్ గౌడ్, విద్యాసాగర్, గోనే అంజయ్య, తెలంగాణ సంపత్, ఆలే నరేందర్, నాగార్జున, కావలి నరసింహ, ఎక్కల దేవి నర్సింలు ముదిరాజ్, గిర్మాజీ శ్రీనివాస్ చారి, మల్లెం నరేష్ గౌడ్, నరసింహ చారి, కృష్ణ నాయక్, చంద్రయ్య, రాగిరి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాల ఐక్యతే వారి అభివృద్ధికి మార్గమని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడం లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే బీసీ జన జాగరణ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రముఖ కాంగ్రెస్ నాయకులు జావేద్‌కి అశ్రునివాళి

## ఘటించిన టీజీఓస్, టీఎన్జీఓస్ ఉద్యోగ సంఘాల నాయకులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్‌లో ఉంచిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు జావేద్ పార్థివదేహాన్ని టీజీఓస్ , టీఎన్జీఓస్ మరియు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ప్రముఖ నాయకుడు, ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన నిబద్ధత గల ప్రజానాయకుడు జావేద్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిం దన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే మంచి మనిషిని కోల్పోవడం సమాజానికి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీజెడ్. ఎస్.జైపాల్, టీజీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, టీజీఓస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గ ప్రసాద్,టీజీవోస్ కేంద్ర సంఘం బాధ్యులు కొండపల్లి శేషు ప్రసాద్‌టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీతాళ్లూరి శ్రీకాంత్‌టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి.విజయ్ కుమార్ మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే.అస్లాం ఖాన్‌హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల నుండి జాగ్రత్తలు వహిస్తూ విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి . గీతే**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**
అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు , సిబ్బందికి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వడగాలుల నుండి రక్షణకు కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...తీవ్ర ఎండల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ మరియు వివిధ బందోబస్తు విధులలో పాల్గొనే వారు నీరు, గ్లూకోజ్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఎండల ప్రభావం తగ్గించే విధంగా తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని, తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగ వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమలపై, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై, మైనర్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న దృష్టిలోపం కూడా పెద్ద ప్రమాదాలకు కారణం: జిల్లా కలెక్టర్ అంకిత్

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్16(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అర్రైవ్ అ లైవ్" రహదారుల భద్రత వారోత్సవంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రాథమిక దృష్టి పరీక్షలతో పాటు దూర, సమీప దృష్టి పరీక్షలు నిర్వహిస్తూ, అవసరాన్ని బట్టి కంటి ఒత్తిడి ,కంటి ఆరోగ్య పరిస్థితులను కూడా పరిశీలిస్తున్నారు. పరీక్షల ద్వారా చూపు మందగించడం, మసకగా కనిపించడం, దూరం లేదా సమీపంలో స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి, వైద్యులు తగిన సూచనలు అందిస్తున్నారు. దృష్టి లోపం ఉన్న డ్రైవర్లకు వెంటనే కళ్లద్దాలు అందజేసి, అవసరమైన చికిత్సకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యంత కీలకమని, స్పష్టమైన చూపు లేకపోతే రహదారులపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, నిర్దిష్ట కాల వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే గుర్తించి చికిత్స పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సేవలు అందిస్తూ, అవసరమైన వారికి తక్షణమే కళ్లద్దాలు మరియు చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రామ్మోహన్, వైద్యులు, నర్సులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మహ్మద్ జావేద్ మరణం పట్ల ఘనంగా నివాళులు అర్పించిన శెట్టి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**



సూర్యాపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ బాయ్ మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. ఈ దుర్ఘటనపై ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగారావు, నాంపల్లి శంకరయ్య, నరసింహారావు, ఉపేందర్ రెడ్డి, కొండలరావు ఆకుల సురేష్ తదితరులు పాల్గొని, జావేద్ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# సిరిసిల్లలో ఇసుక బక సురులు మృగకాండ

**తహసీల్దార్ మహేష్ ను చంపేందుకు యత్నం!**

**అక్రమ దందాను అడ్డుకున్నందుకు ట్రాక్టర్‌తో తొక్కించేందుకు ప్లాన్..**

**తృటిలో తప్పిన పెను ప్రమాదం.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16** : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక బక సురులు బరితెగించారు జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా, ఇప్పుడు ఏకంగా బాధ్యతయుతమైన అధికారి ప్రాణాలకే ఎసరు పెట్టింది.అక్రమ ఇసుక రవాణాకు అడ్డువస్తే ఎవరినైనా మట్టుబెడతామన్నట్టుగా ప్రవర్తిస్తూ సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ పైనే హత్యాయత్నానికి ఒడిగట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లిన ఎమ్మార్వో మహేష్‌కు అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ ఎదురైంది. తన విధుల ప్రకారం ట్రాక్టర్‌ను ఆపాలని ఆయన డ్రైవర్‌ను హెచ్చరించారు అధికారులను చూడగానే భయపడాల్సిన డ్రైవర్ శివాజీ, రాక్షసంగా ప్రవర్తించాడు. ట్రాక్టర్‌ను ఆపకపోగా, నేరుగా ఎమ్మార్వో మహేష్ పైకి పోనిచ్చి ఆయనను తొక్కించి చంపేందుకు ప్రయత్నించాడు సమయస్ఫూర్తితో మహేష్ పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.జిల్లా కేంద్రంలోనే ఒక ఉన్నతాధికారిపై ఈ స్థాయిలో దాడి జరగడం కలకలం రేపుతోంది. డ్రైవర్ శివాజీ చర్య వెనుక ఇసుక మాఫియా పెద్దల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన అధికార యంత్రాంగంపైనే దాడులు జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మార్వో మహేష్ వెంటనే పోలీసులను ఆశ్రయించారు. బాధ్యుడైన డ్రైవర్ శివాజీపై సిరిసిల్ల టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతులు అందుతున్నాయి.

# రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

**పాలకులం కాదు సేవకులం**



**మీడియా టుడే మధిర:**
ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని వారి రుణం తీర్చుకోవటానికి మేము పాలకులం కాదు సేవకులం అని ఏఎంసీ చైర్మన్ బండారు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఎర్రుపాలెం రైతు వేదికలో స్థానిక సర్పంచ్ నంద్రుఅశ్విని అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. తొలుత రాష్ట్ర గీతం ఆలపించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపీడీవో సురేంద్ర చదివి వినిపించారు. సర్పంచ్ మాట్లాడుతూ సరిహద్దు ఆంధ్రరాష్ట్ర ప్రజలు తెలంగాణ అభివృద్ధి పథకాల గురించి అమోహంగా, ఘనంగా చర్చించుకుంటూ మెచ్చుకుంటున్నారని అభివృద్ధి పథకాలు,ఫలాలు పొందుతున్న మన రాష్ట్ర ప్రజలు చులకనగా,బేలవంగ అంటిముట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజలకు అందుతున్న సేవలు పథకాలు గురించి వివరించారు.మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రజల ఆకాంక్షను నెరవేర్చటానికి మేము పాలకులం కాదు సేవకులం అనే ధోరణిలో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారి విజయ్ చంద్ర, తహసిల్దార్ మన్నే ఉషా శారద, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాల కార్యదర్శులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు

# హెల్మెట్ లేనిదే నో ఎంట్రీ

**మందమర్రి సీఐ పర్స రమేష్**




**?మందమర్రి/ మీడియా టుడే ఏప్రిల్ 16 2026:**
రహదారి భద్రతపై అవగాహన పెంచడం , రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మందమర్రి పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మందమర్రి పోలీస్ స్టేషన్, ఎంఆర్ఓ కార్యాలయం , మున్సిపల్ కార్యాలయాల్లో , ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో, పెట్రోలు బంకు లలో ఇకపై 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు సీఐ పర్స రమేష్ స్పష్టం చేశారు.

**అవగాహన ర్యాలీ మరియు సమీక్ష**
గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఆయన హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని, లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు.

**అరైవ్ అలైవ్ లక్ష్యం:**
'సురక్షిత ప్రయాణం – సుఖమయ జీవితం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ ప్రచార ఉద్దేశమని తెలిపారు.?ఈ కార్యక్రమంలో మందమర్రి ఎఐ, సిబ్బంది , స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.

# పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు ఘన వీడ్కోలు



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 16 :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు గురువారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గీతంతో పాటు, దేశానికి వారు అందించిన ఆదర్శప్రాయమైన సేవ, అంకితభావం, క్రమశిక్షణలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పట్టభద్రులవుతున్న క్యాడెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్.సీ.సీ. శిక్షణ యొక్క నిజమైన విలువ కేవలం 'సి' సర్టిఫికేట్ సంపాదించడం వరకే పరిమితం కాదని చెప్పారు. 'ఇది మీకు స్థైర్యం, క్రమశిక్షణ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ గుణాలే దేశానికి అర్థవంతంగా సేవ చేసేందుకు మీకు మార్గదర్శకంగా ఉంటాయి' అని అన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ గౌరవ అతిథులుగా హాజరై, పట్టభద్రులవుతున్న క్యాడెట్ల అంకితభావాన్ని, వారి సేవను ప్రశంసించారు. ఈ సందర్భంగా, అసోసియేట్ ఎన్.సీ.సీ. ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ తన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి, లాంఛనంగా ఆ హోదాను స్వీకరించినందుకు అతిథులు ఆయనను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పట్టభద్రులవుతున్న క్యాడెట్లు తమ ఎన్.సీ.సీ. ప్రస్థానం ఎంత గొప్పదో పంచుకోగా, జూనియర్ క్యాడెట్లు తమ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేశారు. పట్టభద్రులవుతున్న క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. ఎన్.సీ.సీ. విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన వీడియో, అలాగే మరపురాని క్షణాలను చిత్రీకరించిన ఆడియో–విజువల్ ప్రజెంటేషన్, ఈ కార్యక్రమానికి గత స్మృతులను జోడించాయి. క్యాడెట్లు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ఆసక్తికరమైన కార్యకలాపాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి. సీనియర్ క్యాడెట్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. అనంతరం గ్రూపు ఫోటో, విందుతో ఈ చిరస్మరణీయ వేడుక ముగిసింది.

# వెంకటాపురంలో గిడ్డంగుల నిర్మాణానికి స్థల పరిశీలన

**గిడ్డంగుల నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలన చేసిన**

**జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి**



**మీడియా టుడే మధిర:**
వ్యవసాయదారులకు మండలంలో అందుబాటులో ఉండే విధంగా గిడ్డంగుల స్థల పరిశీలన చేయుటకు వచ్చిన ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి. ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గిడ్డంగుల నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని గ్రామ సర్పంచి,రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. మండలంలో గిడ్డంగుల సంస్థ నిర్మాణం చేయుట వలన రైతులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఆర్ ఐ రవికుమార్, సర్వే రాజశేఖర్,జిపిఓ శ్రీనివాసరావు, వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ఆవులూరి సీతారామిరెడ్డి, బొగ్గుల వెంకటరెడ్డి,తలపరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు**

**స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి.**

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి.**

**-సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి.**

**-కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతి నిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీడిన విఎస్‌టి కాలనీ రోడ్డు కష్టాలు

**- రెండేళ్ల తర్వాత సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి**

**డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పనులకు ఊపిరి పోసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలోని వి ఎస్ టి కాలనీ రేణుక ఎల్లమ్మ గుడి ముందున్న రెండు వీధుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. సుమారు రెండు సంవత్సరాల క్రితం అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించారు.అయితే డ్రైనేజీ సమస్యల కారణంగా రోడ్డు పనులు ప్రారంభం కాలేకపోయాయి. భూగర్భ డ్రైనేజీ మంజూరు కాకపోవడంతో నిధుల గడువు పూర్తై, మంజూరైన రూ.20 లక్షలు తిరిగి వెనక్కి వెళ్లిపోయాయి.తరువాత ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించారు. అలాగే ముందుగా వెనక్కి వెళ్లిన రూ.20 లక్షల నిధులను తిరిగి తీసుకువచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.గుడి ముందు రోడ్డు ఇప్పటికే పూర్తవగా, తాజాగా పక్క వీధిలో కూడా సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. అనేక



సమస్యలను అధిగమించి బస్తీ వాసుల దీర్ఘకాలిక కోరిక నెరవేరడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సిమెంటు రోడ్డు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌ను బస్తీ వాసులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సువర్ణ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, రాము, చింటూ, విష్ణువర్ధన్, షాజర్, పీటర్, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో సమస్యల పరిష్కారం వేగవంతం

**ఐటిడిఏ పీఓ బి. రాహుల్**



**మణుగూరు ,ఏప్రిల్ 16(మీడియా టుడే):**
మణుగూరు మండలంలోని గ్రామాల సమస్యలను ప్రజల సమక్షంలో గుర్తించి, తీర్మానాల రూపంలో ప్రభుత్వానికి నివేదిస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణ" రూపొందించామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు .గురువారం మణుగూరు నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి స్వర్ణలతతో కలిసి ఆయన పాల్గొన్నారు.వివిధ శాఖల అధికారులు రహదారి భద్రత (అరైవ్ అ లైవ్), వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. సర్పంచులు తమ గ్రామ సమస్యలను పీఓ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, గ్రామసభలు, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి సమస్యల గుర్తింపు, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థంగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూను కచ్చితంగా అమలు చేయాలని, డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి చేర్పించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 24 ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలకు రూ.2.16 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు, అంగనవాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పినపాక నియోజకవర్గంలో ఓటర్ నమోదు, తొలగింపు ప్రక్రియపై సమీక్షించి రికార్డులను పరిశీలించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, అంగనవాడీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పోరుబాట

**సమస్య పరిష్కరించక పోతే**

**ఈ నెల 21 నుండి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ కార్యాలయం వద్ద**

**మినిస్టరియల్ ఉద్యోగుల దీక్షా శిబిరం.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
టి ఎన్ జి ఓ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీష్ , ముజీబ్ మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమీషనర్ డా.అజయ్ కుమార్ తో గత కొన్ని నెలలు తరబడి వాయదా పడుతూ వస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ ల గురించి చర్చించడం జరిగింది.ప్రొవిజనల్ సీనియారిటీ లిస్ట్ ప్రకటించి 4 నెలలు అయినప్పటికీ ఈ రోజు వరకు ఫైల్ ముందుకి వెళ్లకపోగా 2025 వ సంవత్సరం లో ఇదే కార్యాలయం నుండి అడిగి తెప్పించుకున్న వివరాలు మళ్లీ ఈ నెల 8 వ తేదీన అడగడం అందులో నిర్దిష్ట సమయం లో పంపాలని కోరక పోవడం ఇవన్నీ ఉద్యోగుల్ని ఆందోళన కి గురి చేస్తుందని తెలియజేశారు. సెలవు పై వెళ్లిన అధికారి హుటాహుటిన విధుల లో జాయిన్ అయి ఫైల్ కావాలనే మొదటికి తీసుకొచ్చారని ఉద్యోగులు చర్చించు కుంటున్నారు.ఈ నేపథ్యంలో డా.అజయ్ కుమార్ ఈ నెల 20 వ తేదీ వరకు సమయం ఇవ్వాల్సింది గా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇప్పటికీ ఇదే విషయం మీద రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పలు మార్లు ఈ కార్యాలయానికి వచ్చినట్లు గుర్తు చేయడం జరిగింది.ఒక సారి ప్రొవిజనల్ సీనియారిటీ ప్రకటించాక అపోయింట్మెంట్ ఆర్డర్స్ అడగడం కావాలనే ఫైల్ తొక్కిపడుతున్నట్లు ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ నెల 20 వరకు వేచి చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టి ఎన్ జి ఓ హైదరాబాద్ సిటి అధ్యక్షులు శ్రీకాంత్, మెడికల్ ఫోరం అధ్యక్షులు కిరణ్, ప్రభాకర్,శివ మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల 10వ రోజు శాంతియుత నిరసన




**మందమర్రి /మీడియా టుడే,ఏప్రిల్ 16 2026:**
సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటం 10వ రోజున కాసిపేట బాయ్ మీద ఫ్ల కార్డులు పట్టుకొని గురువారం శాంతియుతంగా నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగాసింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల పోరాటం ఎస్సీకేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో 10వ రోజు కాసిపేట బాయ్ మీద నిరసన తెలియజేయడం జరిగిందని అన్నారు. దీనికి టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ అశోక్, ఏ ఐ టి యు సి ఫిట్ సెక్రెటరీ నాగ మల్లేష్ మద్దతు తెలిపారు.గత రెండు నెలలుగా ఉపాధి కోల్పోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల విషయంలో మానవతదృక్పథంతో ఆలోచించి సమస్యను పరిష్కరించేలా ఏరియా జియం చర్యలు తీసుకోవాలి. అలాగే చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి స్పందించి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని జియంతో చర్చించి సెక్యూరిటీ గార్డులకు న్యాయం జరిగే విధంగా ఏలాంటి ఆంక్షలు లేకుండా విధుల్లోకి తీసుకునే విధంగా చూడాలని తెలిపారు. లేనిపక్షంలో తర్వాత జరగబోయే పరిణామాలకు అధికారులు మంత్రివర్యులే పూర్తి బాధ్యత ఇంచవలసి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చందుర్తిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సభ

**హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు - పలువురు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**
: చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద చందుర్తి మండల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల సభ గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ డ్రోన్, పలువురు లబ్ధిదారులకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కింద 525 మందికి మంజూరు చేయగా, 98 మంది లబ్దిదారుల ఇండ్లు పూర్తి అయ్యాయని, 427 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల పథకం ద్వారా 6,688 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఎంపీడీఓ రాధ వివరించారు. కొత్తగా 1,255 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు అందించామని తెలిపారు. 3,535 మంది రైతులు రైతు రుణమాఫీ పథకం ద్వారా లబ్ధి పొందారని, 10,867 మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందారని ఎంపీడీఓ పేర్కొన్నారు. 7,064 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, 10 మంది రైతులు సన్న బియ్యం వడ్లు పండించడం ద్వారా బోనస్ పొందారని వెల్లడించారు. 6,662 మంది చేయూత పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా 401 స్వయం సహాయక సంఘాలు బ్యాంకు లింకేజీ ద్వారా లబ్ధి పొందాయని, 831 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. 10,119 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందారని వెల్లడించారు

**స్టాళ్లను పరిశీలించి..**
వ్యవసాయ, ఉద్యానవన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వి స్టేజ్ వ్యాపారం పేరుతో డబ్బులు దండుకుని మోసం




**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 16 :**
వి స్టేజ్ వ్యాపారంలో డబ్బులు పెడితే అధిక మొత్తంలో లాభాలు వస్తాయని చెప్పి రమకాంత్ రెడ్డి తమతో పెట్టుబడులు పెట్టించి మోసం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరు పట్టణంలో బాధితురాలు జ్యోతి మాట్లాడుతూ 5 లక్షల రూపాయలు కడితే నెలకు 25 వేలు లాభం వస్తాయని చెప్పారని, అలాగే 120 గజాలు ప్లాట్ ఇస్తానని రమాకాంత్ రెడ్డి చెప్పారని తెలిపారు. మధు అనే వ్యక్తి మూడేళ్ల క్రితం జి ఎన్ ఐ వ్యాపారం స్టార్ట్ చేసినప్పటికీ తామందులో చేరలేదన్నారు. రమాకాంత్ రెడ్డి తమకు తెలుసని వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని చెప్పారని వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో శుభ క్షేత్ర తీసుకొచ్చారని చెప్పారు. పటాన్ చెరు ,బాన్సువాడ, దౌల్తాబాద్ టీం లో 32 మంది లో రూ.కోటి 60 లక్షలు ఉన్నాయని తమకు తమ డబ్బులు ఇప్పించాలని రమాకాంత్ రెడ్డిని కోరారు. ఇందులో 130 మంది, 7 కోట్ల వరకు పెట్టుబడి పెట్టినట్టు వివరించారు.


# పశు వైద్య శిబిరం



**రాయికల్- మీడియా టుడే-ఏప్రిల్ 16:**
రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో గురువారం మండల పశుసంవర్ధక శాఖ, ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇందులో మొత్తం 85గోజాతి...152 గేదజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడిపిల్లి రాజవ్వ, ఉప సర్పంచ్ వేల్పుల భూమేష్, పాడి రైతులు గుర్రం రాజేశం, రాగల సత్యం, ఉప్పు లక్ష్మణ్, గుగ్గిళ్ళ రమేష్, గుగ్గిళ్ళ రాకేష్, అమెరిశెట్టి ఐలయ్య, నాళం రాజన్న, వాలే దయానంద్, పశు వైద్య సిబ్బంది మహమ్మద్ అజమ్ ఖాన్ పశు వైద్య గణాంక సహాయకులు గంగా చారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఖాలిక్, సంతోష్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి

**-సీఎం,మంత్రులు, ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్లిన కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఢిల్లీలో వేం నరేందర్ రెడ్డి తో పాటు అభిషేక్ సంఘ్వీ, బీహార్ నుంచి ఎన్నికైన,నితిన్ నబీన్,నితీశ్ కుమార్ తదితరులచే రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో పాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఢిల్లీ వెళ్లారు.ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్లిన కవ్వంపల్లి:తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఢిల్లీలో వేం నరేందర్ రెడ్డి తో పాటు అభిషేక్ సంఘ్వీ, బీహార్ నుంచి ఎన్నికైన,నితిన్ నబీన్,నితీశ్ కుమార్ తదితరులచే రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో పాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఢిల్లీ వెళ్లారు.ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.

# కడుపునొప్పి అని వెళితే ఆపరేషన్ వికటించి మహిళ మృతి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 16 :**
కడుపునొప్పి అని ఆసుపత్రికి వెళితే కొద్దిసేపటికి మహిళ మృతి చెందింది. వైద్యుల ఆపరేషన్ వికటించి మహిళా చనిపోయిందంటూ బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేసిన ఘటన అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందన పూరి కాలనీకి చెందిన హారిక (28) కడుపు నొప్పితో గురువారం అమీన్ పూర్ లోని తిరుమల ఆసుపత్రిలో చేరిందన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ చేయాలని సూచించినట్లు తెలిపారు. రాత్రి 9 గంటలకు హారికను ఆపరేషన్ తీసుకెళ్లగా, కొద్దిసేపటికే ఆమె మరణించినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. వైద్యం వికటించడంతోనే హారిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ఆసుపత్రి ఎదుట మృతురాలి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. కడుపు నొప్పి ఉందని ఆసుపత్రికి వస్తే, ఆపరేషన్ వికటించి హారిక మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఇటీవలే మరో వ్యక్తి కూడా వైద్య వికటించడంతో మృతిచెందగా, లక్షల రూపాయలు ఇచ్చి సెటిల్మెంట్ చేసినట్లు బంధువుల ఆరోపించారు. విచారణ జరిపి వైద్యం సక్రమంగా చేయకుండా, ఆపరేషన్ చేసిన వైద్యులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కడుపునొప్పికి సర్జరీ ఎందుకు చేశారని ప్రశ్నిస్తున్నారు. ఆందోళన తీవ్రతరం కావడంతో పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ చేసి న్యాయం చేసే వరకు ఊరుకోమని కుటుంబ సభ్యులు హెచ్చరించారు.

# ఘన నివాళి



**వలిగొండ ఏప్రిల్ 16 మీడియా టుడే**
మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల కుమార్ తండ్రి పిట్టల సోమయ్య మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కలుకూరి రాములు ఉప్పలయ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చిన్న చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయి

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు.**




**ఇల్లందు,ఏప్రిల్16(మీడియా టుడే):**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ - ఆలైవ్ " రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా స్థానికులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించడమే లక్ష్యంగా "అరైవ్ - ఆలైవ్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రహదారి భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, డ్రైవర్లలో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటాయని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ,సుదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సంకేతాలు, రహదారి సూచికలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశముందని తెలిపారు .కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందజేశారు. డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

# దళిత రత్న పురస్కారం అందుకున్న కొరపాక అంజి మాదిగ

**- డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో గౌరవం**

**- సామాజిక సేవలకు గుర్తింపుగా పురస్కారం అందించిన ఉత్సవాల కమిటీ**



**ఉప్పల్, ఏప్రిల్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొరపాక అంజి మాదిగ దళిత రత్న పురస్కారం అందుకున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేస్తూ, సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన ప్రయాణాన్ని గుర్తించి, మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత బహుజన పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని కొరపాక అంజి మాదిగ పేర్కొన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి

**- క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యం.**

**- పంచాయతీ వ్యవస్థ గ్రామాభివృద్ధికి కీలకం - జిల్లా కలెక్టర్ అంకిత్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్16(మీడియా టుడే):**
జూలూరుపాడు రైతు వేదికలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. రహదారుల భద్రత "అర్రైవ్ అ లైవ్", వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాల కార్యకలాపాలపై సమగ్ర సమాచారం అందించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్రం నుండి గ్రామ స్థాయి వరకు సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించే విధానం అమలవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ ఇవ్వడం పూర్తయ్యాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. వేసవి సెలవుల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు సేవలు అందించడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పంచాయతీ వ్యవస్థ గ్రామాభివృద్ధికి కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను తగ్గించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ కారణంగా కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు తెలియజేయగా, దీనిపై స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను తక్షణమే సురక్షిత మంచినీటి సరఫరా కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి , అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

**చుంచుపల్లి ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన సమావేశం**



**చుంచుపల్లి ఏప్రిల్ 16 (మీడియా టుడే ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం చుంచుపల్లి ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా చుంచుపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో నాగరాజు హాజరై 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు రైతు భరోసా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు బ్యాంకు లింకేజీలు గృహజ్యోతి మహాలక్ష్మి తదితర పదికాల అమలు లబ్ధిదారులకు ఏ విధంగా అందజేస్తున్నారు అధికారులు. వివరించారు.పథకాలు అందని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే అప్లికేషన్ వివిధ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన విద్యానగర్ సర్పంచ్ ఉప సర్పంచ్లను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, టూ టౌన్ సిఐ ప్రతాప్, ఎస్ ఐ, చుంచుపల్లి మండల ఎంపిఓ కుమారి సంధ్య,ఎంఈఓ నీరజ, ఏ ఈ హౌసింగ్ నసీరుద్దీన్,ఏఈఓ మమత ,ఏపిఎం ఎస్ డి అహమదుల్లా, విద్యానగర్ సర్పంచ్ శాంతి శ్రీ ,ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి పంచాయతీ సెక్రటరీ అన్ని డిపార్ట్మెంట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

మీడియా టుడే

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026

## గ్రాడ్యుయేషన్ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 16:**
రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యుకేజీ విద్యార్థులకు మార్కండేయ ఫంక్షన్ హాల్ లో గురువారం గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా జరిగాయి. పిల్లలు పాటలు, శ్లోకాలు, నృత్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని.... మంచి విద్యతో పాటు మంచి విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**ఎస్పీ రోహిత్ రాజు.- ఆర్‌డబి, పోలీస్ అధికారులతో స్థల పరిశీలన.**

**వేగ నియంత్రణ, భద్రతా చర్యల పై ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్15(మీడియా టుడే):**
సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆర్‌డబి అధికారులు,సంభంధిత పోలీస్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.బృందావన్ బ్రిడ్జి టర్నింగ్ పాయింట్ వద్ద భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నందున, అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు.వాహనదారులు మూల మలుపు వద్ద తమ వాహనాల వేగాన్ని తగ్గించుకునే విధంగా చర్యలు చేపడతామని అక్కడ ఉన్న అధికారులు ఎస్పీ కి వివరించారు.ఈ సందర్భనలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఆర్‌డబి ఈఈ నాగేశ్వరరావు,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి,ఉమ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

**నాణ్యతలో తేడాలు వస్తే బాధ్యులపై చర్యలు**

**కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



**కోదాడ, ఏప్రిల్ 16 (మీడియా టుడే)-:**
ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపర్డెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 16, 2026:**
వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వేదవ్యాస్, టి-హబ్ ప్రతినిధి డా.శిల్ప లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు జిల్లాలో వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమలు, టిక్స్, ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని, సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, నెలవారీ ప్రణాళికను అమలు చేయాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం పునఃప్రారంభమయ్యే నేపథ్యంలో పాఠశాలలలో 2-3 రోజుల ముందు శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జూన్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో మందులు, ద్రావణాలు, పడకలు సమృద్ధిగా ఉన్నాయని, మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం, దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పాఠశాలలలో దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. నివాసాలలో దోమతెరలు, ఇంటి కిటికీలకు జాలీలు వాడటం, ఇంటి ఆవరణలో, నీళ్ళకుండీలు, బావుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడడం వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరమును ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తెలిపారు. మధ్యాహ్నము 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆ సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని, అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు, తెల్లటి నూలు వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని, 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.టి.ఎస్. శ్రీనివాస్, కిరణ్, ఆర్ఎస్ పద్మ వసుమతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నారీ శక్తి వందన్ పాదయాత్ర

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 16:**
బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి , జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా కోట్లాది మహిళల ఆశయాలకు ప్రతిరూపమని, ఇది భారత రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.గతంలో మహిళా సాధికారతపై మాటలు మాత్రమే వినిపించగా, అమలు చేయడానికి ధైర్యం చూపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేపట్టిన బేటీ బచావో-బేటీ పడావో, ఉజ్వల



యోజన, స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జనధన్ యోజన వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరమైన బలాన్ని అందించిందని పేర్కొన్నారు. నేడు మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార రంగాల్లో రాణిస్తూ, ఆర్థిక స్వావలంబన సాధిస్తూ, నాయకత్వ స్థానాలకు ఎదుగుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి


**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**కోదాడ, ఏప్రిల్ 16 (మీడియా టుడే)-:**
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుఋణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పాశుద్ధ్య పనులు చేపట్టడం. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల తమ సమస్యలు పరిష్కార మవుతు న్నాయని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసు కున్నారు.అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని... ప్రతీ గడపకి అందించేందుకు.. జిల్లా యంత్రంగం కృషి చేస్తుందన్నారు మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోసూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏ ఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు రాలేదని పాఠశాలలోని రెండు తరగతి గదులకు తాళం వేసిన వల్లంపట్ల గ్రామ మాజీ సర్పంచ్




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**
: ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో పాఠశాలలోని రెండు తరగతి గదుల భవన నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహారెడ్డి ప్రభుత్వ పాఠశాల నూతనంగా నిర్మించిన రెండు గదులకు తాళం వేశారు. వివరాల్లోకి వెళ్తే.. వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలో గతంలో రెండు తరగతి గదులతో పాటు ఒక డైనింగ్ హాల్‌ను నిర్మించారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి సుమారు 22 లక్షల రూపాయల బిల్లులు గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి విడుదల కాలేదు. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన మాజీ సర్పంచ్ గురువారం రోజు పాఠశాల లోని రెండు తరగతి గదులకు తాళం వేసారు. తమ సొంత నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసినా, ఏళ్ల తరబడి బిల్లులు ఆపడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు..

## ప్రజా పాలన మండల స్థాయి సమావేశం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 16:**
రాయికల్ మండల కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం జరిగింది. ఇందులో 99రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు రైతు భరోసా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు బ్యాంకు లింకేజీలు గృహజ్యోతి మహాలక్ష్మి తదితర పథకాలపై... ప్రభుత్వం ప్రవేశ పెట్టె నూతన పథకాల గురించి చర్చించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మండల వ్యాప్తంగా చేపట్టిన పనుల పోటో ప్రదర్శన ఏర్పాటు చేసారు. పథకాలు అందని లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి, ఎంపిడిఓ చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఎంపిఓ సుష్మ, సర్పంచులు, అధికారులు, ఉపసర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 12 వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో మహిళల బైక్ ర్యాలీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**
కరీంనగర్ నగర కార్పొరేటర్ జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల్లో 33%రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ చట్టంకు మద్దతుగా కరీంనగర్లో నారీశక్తి స్కూటీ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోసరస్వతి, శోభ, కొల్లూరి స్వరూప, నూనె కోమల, సింగిరెడ్డి సమత, బుజ్జా సృజన, రమణ, స్వరూప, వాసుదేవ కాలనీ నుండి తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా భాషబోయిన ప్రదీప్ యాదవ్

మీడియా టుడే న్యూస్ మానకొండూర్ ఏప్రిల్ 16.



కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణరెడ్డి ఆదేశానుసారం, మానకొండూర్ మండల కమిటీ నూతన కార్యవర్గంలో బిజెపి మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శిగా భాషబోయిన ప్రదీప్ యాదవ్ కి బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి జిల్లా నాయకులకు మండల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు బిజెపి పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేస్తానాని ప్రదీప్ యాదవ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో తమ గోడు వెల్లబోసుకున్న ఇల్లు కోల్పోతున్న బాధితులు

**పటాన్ చెరు ప్రతినిధి**
**మీడియా టుడే ఏప్రిల్ 16 :**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో బండ్లగూడ ప్రాంతంలో రైల్వే ట్రాక్ పక్కన ఇండ్లు కోల్పోతున్న బాధితులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెడ్డి ని కలిసి తమ గోడు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో రామచంద్రపురం నుండి పటాన్ చెరు వరకు రైల్వే ట్రాక్ విస్తరణలో భాగంగా తమ ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలు నివాసం ఉంటున్నామని, తమకు వేరే గూడు తెలవదని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు తమకు డబుల్ బెడ్ రూమ్ కానీ, ఇందిరమ్మ ఇల్లులు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించాలని కోరారు. రైల్వే అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ

### కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న: అడిషనల్ డీజీపీ చారు సిన్హా





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీలైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ మరియు ఏసీబీ చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.?రికార్డుల పరిశీలన సిబ్బందికి సూచనలు:?కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.?శిక్షల శాతం పెరగాలి:?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త గడ్డ బస్వాపురం నాగపురి ప్రకాష్ కు దళిత రత్న అవార్డు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 16**
నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి చేత వ్యాపారంగంలో భాగంగా చేస్తున్న సేవకు గాను గుర్తింపుగా చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామానికి చెందిన వ్యాపార రంగంలో ముందుకెళ్తున్న దళిత యువ పరిశ్రామికవేత్త నాగపురి ప్రకాష్ కి దళిత రత్న అవార్డు మెమోంటో ప్రధానశీ మరియు శాలువతో సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ గంధం నాగరాజు , కో కన్వీనర్ భోజరాజు మరియు దళిత నాయకులు పాల్గొన్నారు...

## చిన్న దృష్టిలోపం పెద్ద ప్రమాదాలకు కారణం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 16:**
చిన్న దృష్టిలోపం కూడా పెద్ద ప్రమాదాలకు కారణం కావచ్చని ఎస్సై సుధీర్ రావు అన్నారు. రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలోని అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యంత కీలకమని, స్పష్టమైన చూపు లేకపోతే రహదారులపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని...ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, నిర్దిష్ట కాల వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్, తహశీల్దార్ నాగార్జున, ఎంపిడిఓ



చిరంజీవి, కౌన్సిలర్ రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, ఏఎస్సై సైపోద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

### డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్-అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ. మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు.
డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు. డ్రైవర్లకు సన్మానం:రోడ్డు ప్రమాదాలు జరగకుండావాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంగ్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య,ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ మెంబర్‌కు జడ్జ్‌గా పదవి పొందిన సందర్భంగా ఘన సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
అలయన్స్ క్లబ్ ఆఫ్ హుజురాబాద్ కు చెందిన శ్రీ బత్తుల మానసకు జడ్జిగా పదవి పొందిన సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ అలెన్స్ క్లబ్ డిస్టిక్ 137ఘ వారు హుజురాబాద్ లోని వారి స్వగృహం నందు జడ్జి మానస కు ఘన సన్మానము చేసినారు . ఇట్టి సందర్భముగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ వారి యొక్క కృషి మరియు పట్టుదలను కొనియాడారు . ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఇట్టి పోస్టింగ్ సాధించడంలో వారి యొక్క తల్లిదండ్రులు బత్తుల మనోజ్ ను ఎంతో అభినందించారు . ఇట్టి కార్యక్రమము నందు అలెన్సు క్లబ్ నేతలు డాక్టర్ ఏలగందుల శ్రీనివాస్ వాసుదేవా హాస్పిటల్ ,ఇంజనీర్ కోల అన్నా రెడ్డి ,జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్,సుద్దపెల్లి ప్రసాద్ ,విద్యాసాగర్ రెడ్డి ,పుల్లాల శ్యామ్ ,మాధవరావు మరియు గాలిపెల్లి నాగేశ్వర్, కుమారస్వామి ,ఆచివర్స్ వెంకటేశ్వర్లు , సాయి లక్కీ మరియు తదితరులు పాల్గొన్నారు.ఇట్టి సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ అలయన్స్ క్లబ్ ఆఫ్ అసోసియేషన్2026-27 ప్రమాణ స్వీకారోత్సవము గాను 24.04.2026 సాయంత్రం 5:00 గంటలకు **IMA** హాల్ నందు **(Installationprograme.)** ప్రమాణ స్వీకారోత్సవము కలదు అని తెలిపినారు.

## సౌండ్ సిస్టం పీహెచ్సీ కి వితరణ చేసిన దండెం సత్యనారాయణ రెడ్డి



**మీడియా టుడే మధిర:**
ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విశ్రాంత ఉపాధ్యాయులు సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి సౌండ్ సిస్టం ను వితరణ చేశారు. వైద్య కేంద్రంలో పలు సభలకు సౌండ్ సిస్టం కొరత ఉన్నందున ఈ విషయం డాక్టర్ ప్రశాంత్ ఆయన దృష్టికి తేగా స్పందించినాయన సుమారు 12 వేల రూపాయలు విలువైన సౌండ్ బాక్స్ లను భద్రాచలం దేవస్థానం మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదగా డాక్టర్ ప్రశాంత్ కు గురువారం అందజేశారు. ఆరోగ్య కేంద్రానికి సౌండ్ బాక్స్ లు అందజేసినందుకు సత్యనారాయణ రెడ్డికి డాక్టర్ ప్రశాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ అశ్విని, సిహెచ్ఓ కాంతమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి,హెడ్నర్స్ రోజా, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ నస్రత్, ఫార్మసిస్ట్ అమృత్,ఎంఎల్ హెచ్పి శకుంతల, ఏఎన్ఎం రత్నమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి పాలన రివ్యూ మీటింగ్ కు ముఖ్య అథితిగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో గురువారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ సర్పంచులతో వీణా గుండె బాబు అధ్యక్షతన నిర్వహించిన 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రివ్యూ మీటింగ్ లో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులదే కీలక పాత్ర అని, పారదర్శకతతో నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరనైనది. కమలాపూర్ మండలంలో పేదలకు పంపిణీ చేయవలసిన 370 డబుల్ బెడ్ రూమ్ గృహములను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరనైనది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గారు, తాసిల్దార్ గారు, విద్యాశాఖ, పోలీస్ శాఖ ,గృహ నిర్మాణ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనకు నూతన కార్యనిర్వాహక మండలి సభ్యుల నియామకం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ కార్యనిర్వాహక మండలిలో రెండవ తరగతి సభ్యుల నియామకానికి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. పైన పేర్కొన్న తెలంగాణ విశ్వవిద్యాలయాల చట్టం, 1991లోని క్లాజ్ 18(1) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం యొక్క కార్యనిర్వాహక మండలిలో ఈ సి సభ్యులుగా ఈ క్రింది వ్యక్తులను నామినేట్ చేసింది.

01. ప్రభుత్వం ద్వారా విశ్వవిద్యాలయ కళాశాలల నుండి ఒక సీనియర్ ప్రొఫెసర్ నామినేట్ చేయబడతారు
డా.మొహమ్మద్ . జాఫర్ , ప్రొఫెసర్ , డిపార్ట్మెంట్ అఫ్ ఉర్దూ , యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ , శాతవాహన యూనివర్సిటీ , కరీంనగర్.

02. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్‌ను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది
డా.ఎస్ .రమాకాంత్ , ప్రిన్సిపాల్ , యూనివర్సిటీ కాలేజీ అఫ్ సైన్స్ , శాతవాహన యూనివర్సిటీ , కరీంనగర్

03. ప్రభుత్వం నామినేట్ చేసే అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్ ఒకరు
డా.వి .బిక్షపతి , ప్రిన్సిపాల్ , గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ , హుస్నాబాద్

04. విశ్వవిద్యాలయ కళాశాలల ఉపాధ్యాయులలో ఒకరిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది
డాక్టర్ డి. హరికాంత్, సహాయ ఆచార్యులు, వాణిజ్య విభాగం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్

05. ప్రభుత్వం నామినేట్ చేసే అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులలో ఒకరు
బోలిశెట్టి రజిత , లెక్చరర్, సంఘమిత్ర డిగ్రీ కాలేజీ, హుస్నాబాద్.

06. వ్యవసాయం, వాణిజ్యం, వ్యాపారం, విద్య, ప్రజా జీవితం, న్యాయ వృత్తి, సామాజిక సేవ మొదలైన రంగాలకు ప్రాతినిధ్యం వహించే నలుగురు ప్రముఖులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

1. వంగాల మురళీ మోహన్, కరీంనగర్
2. శ్రీమతి కవిత ఆలేటి, కొడిమియల్, జగిత్యాల
3. శ్రీ వూటుకూరి రవీందర్ రెడ్డి సెక్రటరీ, ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్
4. శ్రీ సిరిపురం ఈశ్వర్

నియమింపబడ్డారని శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.సతీష్ కుమార్ తెలిపారు.

# జనగర్జనను జయప్రదం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 16:**
జగిత్యాలలో జరిగే జనగర్జనను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో గురువారం బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష మందితో ఈ నెల 20న జరిగే సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లో చేరుతున్నారని....రాయికల్ పట్టణంలో 12 వార్డుల్లో ఇన్చార్జిలను ఏర్పాటుచేసి జన సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, కేసీఆర్ సమక్షంలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి అనిల్, తురగ శ్రీధర్ రెడ్డి, మ్యాకల రమేష్, కొయ్యేడి మహిపాల్, రాకేష్ నాయక్, మారంపల్లి సాయికుమార్, మహేందర్, దాసరి గంగాధర్, ఏనుగందుల లింగం గౌడ్, బత్తిని భూమయ్య, షాకీర్, మొభిన్, శ్రీకాంత్, దిలీప్, కడకుంట్ల నరేష్, బొంగుని భూమా గౌడ్, కట్ల నర్సయ్య, రామచంద్రం, విక్రమ్, వంశీ, తిరుపతి, రమేష్, నరేష్, షంషిర్, నవీన్, భూమయ్య, గణేష్, రమణ, రాజారెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సీట్ బెల్ట్ పై అవగాహన కల్పించిన జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
అరైవ్ అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తాలో సీట్ బెల్ట్ పై జిల్లా రవాణా శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమం లో జిల్లా పోలీస్ ట్రాఫిక్ అధికారులు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పాల్గొన్నారు మోటారు వాహన తనిఖీ అధికారి లక్ష్మన్ , పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ వేసుకొని వాహనాన్ని నడపాలని, లేనిచో ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావని, తద్వారా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా డ్రైవర్ తో పాటు ఇతర సీటులో కూర్చున్న ప్రయాణికులు కూడా తూచా తప్పకుండా సీట్ బెల్ట్ ను ధరించాలని ఎట్టి పరిస్తుతుల్లో మద్యం తాగి వాహనమ్ నడపవద్దని తెలియజేశారు. అదేవిధంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఉత్తమ పౌరులుగా ఉండాలని తెలియజేశారు. వాహనదారులు అందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞను రవాణా శాఖ ఇన్ స్పెక్టర్ చేయించారు. సీటు బెల్టు ధరించిన వాహనదారులకు ఔత్సాహికంగా వినూత్న పద్ధతిలో మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృధ్వీరాజ్ వర్మా పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీసు ,సిబ్బంది,వాహన దారులు సుమారు 300 మంది వాహనదారులు పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలకు డయాలసిస్ సెంటర్ లు మంజూరు

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**- పేదలకు అందించే వైద్యం,విద్య విషయంలో ముందుంటాం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తుంది. ఇప్పటికే జమ్మికుంట(15), హుజురాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30లక్షలు కేటాయించగా,తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేసింది. ఈ మేరకు వైద్య,ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి. ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా,దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారు..దీనిపై హర్షం వ్యక్తం చేశారు ప్రణవ్.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రులు,ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## రేపాక ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
రేపాక ఉప మండల కేంద్రం లోని ఓం ఫంక్షన్ హాల్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు ,కాసుపాక కిషన్, పాల్గొన్నారు. ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని 6 గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా బొల్లం రామ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా బోల్గాం నరసయ్య గౌడ్,కోశాధికారి వేములవాడ హరీష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు సాగర్ హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను,కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు. హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 26 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు ఓం ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో నిల్వలు అధికం

**రైతులకు తాత్కాలిక నిలిపివేత సూచన**

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 16)**



మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో నిల్వలు అధికంగా పెరిగిన నేపథ్యంలో రైతులు తాత్కాలికంగా తమ దిగుబడిని తీసుకురాకూడదని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఇటీవల భారీగా మొక్కజొన్న కుప్పలు కేంద్రానికి చేరడంతో గిడ్డంగుల్లో నిల్వ సామర్థ్యం మించిపోయినట్లు వెల్లడించారు. ఈ పరిస్థితిలో మరింత మొక్కజొన్న స్వీకరించడం కష్టంగా మారినందున తదుపరి సమాచారం అందించే వరకు రైతులు కొనుగోలు కేంద్రానికి రాకుండా ఉండాలని సూచించారు.రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన వెంటనే మళ్లీ కొనుగోలు ప్రక్రియను ప్రారంభిస్తామని పిఏసిఎస్ గూడూరు అధికారులు తెలిపారు.

## గూడూరు సిహెచ్‌సి ఆస్పత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలువ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి**

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 16)**



మహబూబాబాద్ జిల్లా గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)లో డయాలసిస్ సెంటర్ మంజూరుకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌కు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన కిడ్నీ బాధితులు డయాలసిస్ చికిత్స కోసం నర్సంపేట మరియు వరంగల్ ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఏజెన్సీ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఎడ్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నిర్ణయం వల్ల స్థానిక రోగులకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, వారి ప్రయాణ ఖర్చులు మరియు ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ట్రెండీ మెన్ జెంట్స్ షో రూమ్ ప్రారంభోత్సవం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**



కరీంనగర్ స్థానిక రాజీవ్ చౌక్, అస్లాం మసీద్ ఎదురుగా, యూనియన్ బ్యాంకు పక్కన అతి పెద్ద జెంట్స్ గార్మెంట్స్, " ట్రెండీ మెన్ "(మగవారి అన్ని రకాల దుస్తుల షో రూమ్ ) ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ కలిసి గురువారం ఘనంగా ప్రారంభోత్సవం చేసారు. షో రూమ్ అధిపతి బద్రోద్దీన్ ఖిమాని వారికి స్వాగతం పలికి శాలువాలు కప్పి పై రెండు ఫ్లోర్లలలో ఉన్న అన్ని రకాల దుస్తులను చూపించి మొదటి కొనుగోలు అథితులచే ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ ప్రకాష్ హోల్లా, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. టి .మురళీధర్ రావు లయన్స్ క్లబ్స్ సభ్యులు ఇనుగుర్తి రమేష్, బొడ్ల కృష్ణా, సింగమరాజు, సోహెల్, షాజ్ పాల్గొన్నారు. స్వీట్ల పంపిణీతో కార్యక్రమం కనుల పండుగగా జరిగింది.

## "ఎండల ఎఫెక్ట్‌తో వెలవెలబోయిన చిన్నంబావి సంత!



**మీడియట్ టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 16:**

చిన్నంబావి మండల కేంద్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతూ సాధారణ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. ఉదయం 9 గంటలకే రోడ్లపైకి రావడం కష్టంగా మారగా, సాయంత్రం వరకు వేడి తగ్గక ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండల ప్రభావం చిన్నంబావి వారాంత సంతపై తీవ్రంగా పడింది. సాధారణంగా జనాలతో కిటకిటలాడే సంత ఈసారి వెలవెలబోయింది. గురువారం సంత రోజు అయినప్పటికీ కొనుగోలుదారులు లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మధ్యాహ్నం సమయానికి సంత ప్రాంగణం ఖాళీగా కనిపించగా, ఎండ తాపానికి తట్టుకోలేక కూరగాయలు, పండ్లు అమ్మే చిరు వ్యాపారులు అమ్మకాలు లేక నష్టపోయామని వాపోతున్నారు.ఎండల కారణంగా ప్రజలు బయటకు రావడం లేదు. రోజంతా కూర్చున్నా అమ్మకాలు లేవు" అని వ్యాపారులు తెలిపారు. 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఎండల తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఏఎంసి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, ఏప్రిల్ 16 (మీడియా టుడే):**




తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నది కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. సమావేశంలో మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ తో ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సందేశము చదివారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ. గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు ప్రజా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు. ప్రజల మద్దతు ఎప్పుడు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సభలో మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఓఏపీ పెన్షన్లు 1530, డిజేబుల్ పెన్షన్లు 516, వితంతు పెన్షన్లు 1516, కల్లు గీత కార్మిక సంఘం పెన్షన్లు 201, ఒంటరి మహిళలు 193, వీవర్స్ మూడు పెన్షన్లు మొత్తం 3963 పెన్షన్లు వస్తున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. తాసిల్దార్ సూరయ్య మాట్లాడుతూ మండలంలో నూతనంగా 1256 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 25 కోట్లకు గాను 25 కోట్ల బ్యాంకు లింకేసు సాధించటం జరిగిందని మండల వ్యాప్తంగా 7629 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసి ఆ గ్రామ పంచాయతీ పరిధిలో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా వేసే విధంగా ఆయా గ్రామాల సర్పంచులు తీర్మానం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.సిహెచ్ వైద్యాధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ నెలకు ?3,000 ఓపిలు వస్తున్నట్లు, 30,40 డాగ్ బైట్ కేసులు వస్తున్నట్లు తెలిపారు. త్వరలో సిహెచ్ సి సెంటర్కు డయాలసిస్ సెంటర్ రావచ్చని తెలిపారు.ఐసిడిఎస్ అధికారి సరిత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 157 గర్భిణీ స్త్రీలు,117 మంది బాలింతలు, ఒక 1088 పిల్లలు ఉన్నట్లు తెలిపారు మండల వ్యాప్తంగా 34 అంగన్వాడి కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 200 పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.రత్నవరం సిరిపురం ప్రీ ఫైన్ మరి ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏవో మల్సూర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాపురం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు,పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో పదవ తరగతి విజయోత్సవ సమావేశం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: దమ్మాయిగూడ : ఏప్రిల్ 16**




పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ కీసర బ్రాంచ్ 2025- 26 విద్యా సంవత్సర వార్షిక పరీక్షఫలితాలు ఏప్రిల్ 15 బుధవారం విడుదలైన ఫలితాలలో విజయాన్ని సాధించిన విద్యార్థులందరికీ ప్రిన్సిపల్ శ్రీలత చన్న ప్రగడ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ సుశీల్ కుమార్ హాజరై పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ చేతుల మీదుగా అత్యద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషికి సరైన ఫలితాలు లభించాయని, బోధనా సిబ్బంది అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి మార్గ నిర్దేశకం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించి, పుష్ప గుచ్ఛాలను అందించి, వారిని అభినందించడం అభినందించారు. మొదటి స్థానంలో వి.కృతిక్ 578/600 ꠸96.33%꠹, ద్వితీయ స్థానంలో ఎం. సోనికదీప్తి 574/600 ꠸95.67%꠹, తృతీయ స్థానంలో బి. స్నేహిత 573/600 ꠸95.50%꠹ ఘనమైన ఉత్తీర్ణతతో ఫలితాలను సాధించారు. ఎం. సోనిక దీప్తి తెలుగు సబ్జెక్టులో 100/100 మార్కులు, వి.కృతిక్, బి. స్నేహిత సోషల్ సబ్జెక్టులో 100/100 మార్కులను సాధించారు. వి.కృతిక్, బి.స్నేహిత, ప్రతాప్ రాజా, పరిమళ సాయి, యశోదరు, భవిష్, తనయ కార్తికేయ, అక్షిత, శ్రీ సాయి రిశ్విక్ లు ఏఐ సబ్జెక్టులో 100/100 మార్కులను సాధించారు. ఈ విజయాన్ని కేక్ కటింగ్ చేసి ఎంతో ఘనంగా విజయోత్సవాన్ని జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞత ప్రతిధ్వనులను వినిపించి కార్యక్రమాన్ని ముగించారు.

# వృద్ధురాలిని హతమార్చిన కిరాతకుడు అరెస్ట్

**రాజీవ్ నగర్ హత్య కేసును ఛేదించిన సిరిసిల్ల పోలీసులు**

**పింఛన్ డబ్బుల కోసం కత్తెరతో పొడిచి హత్య చేసిన కిరాతకుడు**

**నిందితుడి నుంచి నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం..**

**డీఎస్పీ నాగేంద్ర చారి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16**



సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును సిరిసిల్ల పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. మద్యం మత్తు, సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో ఓ వ్యక్తి కన్నతల్లి లాంటి వృద్ధురాలిని అత్యంత పాశవికంగా హతమార్చిన ఘటన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన గడీల రాజు (55) గత 15 ఏళ్లుగా సిరిసిల్లలోని రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటూ కూలి పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన రాజు, తన జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్న కోన లక్ష్మి (75) అనే వృద్ధురాలి వద్ద పింఛన్ డబ్బులు, బంగారం ఉంటాయని గమనించి, ఆమెను చంపి అయినా సరే దోచుకోవాలని పథకం వేశాడు. ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం సుమారు 1.30 నుండి 3.30 గంటల మధ్య, లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో కత్తెరతో ఆమె ఇంట్లోకి వెళ్లిన నిందితుడు, బీరువాలో ఉన్న 2,000 నగదు, రెండు చీరలు సంచిలో వేసుకున్నాడు.ఈ క్రమంలో వృద్ధురాలు మేల్కొని గట్టిగా అరుస్తుండటంతో, చుట్టుపక్కల వారు వస్తారనే భయంతో తన వెంట తెచ్చుకున్న కత్తెరతో ఆమె గొంతు, మెడ భాగంలో విచక్షణారహితంగా పొడిచి చంపేశాడు.అనంతరం మృతదేహంపై ఉన్న బంగారు పోగుల కోసం ప్రయత్నించి, అవి రాకపోవడంతో కత్తెరతో ఆమె రెండు చెవులను కత్తిరించి తీసుకెళ్లాడు. ఆధారాలు దొరకకుండా ఉండేందుకు రక్తపు మరకలు అంటిన తన బట్టలను నిందితుడు తన ఇంట్లోనే తగలబెట్టాడు. మృతురాలి కుమారుడు కోన వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 2,000 రూపాయల నగదు, హత్యకు ఉపయోగించిన కత్తెర, మృతురాలికి చెందిన రెండు చీరలు, రెండు బ్యాంకు పాస్ బుక్కులు, ఆరోగ్యశ్రీ కార్డు మరియు హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు అధికారులను డిఎస్పీ అభినందించారు.

## లోక్ సభలో మహిళా బిల్లు ఆమోదం పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు హర్షం

**కోదాడ, ఏప్రిల్ 16 (మీడియా టుడే):**



బిల్లు ఆమోదం తో మహిళలకు రాజ్యాధికారం మరింత భాగస్వామ్యం.మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది.లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కోదాడ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం తో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలో 33 శాతం స్థానాలు మహిళలకు చట్ట బద్దంగా దక్కుతాయన్నారు.బిల్లు ఆమోదం తో మహిళలకు రాజ్యాధికారంలో మరింత భాగస్వామ్యం దక్కుతుం దన్నారు. మహిళా సాధికారతకు మహిళా రిజర్వేషన్ బిల్లు పునాది అన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు మంచి అవకాశం అన్నారు. దేశ యావత్ మహిళా లోకం నేడు ఆనందోత్సవాల్లో ఉందన్నారు.

## యువత ప్రాణాలు అమూల్యం రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిందే

**రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ మరియు ఏసీబీచారు సిన్హా**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
కరీంనగర్‌లో ఘనంగా అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, సీపీఆర్ పై అవగాహన.ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ మరియు ఏసీబీ చారు సిన్హా పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త రోడ్డు భద్రతా వారోత్సవాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పర్యవేక్షణలో స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాలు నందు గురువారం 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చారు సిన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అడిషనల్ డీజీపీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**
సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ. ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అత్యంత కీలకమని చెప్పారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు పాటించాల్సిన ప్రధాన అంశాలను ఆమె వివరించారు.
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం విస్మరించకూడదు.
ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రాణాపాయానికి సంకేతాలు.
మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం నేరమని హెచ్చరించారు.
ప్రత్యేక ఆకర్షణగా సీపీఆర్ డెమో మరియు కంటి పరీక్షలు:
ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విద్యార్థులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే సీపీఆర్ సిపిఆర్ విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన డెమో ఇచ్చారు. అలాగే మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

## డేర్ కళాశాల యందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ) కళాశాల నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు. మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి రాంబాబు ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం సాయి కృపా చారిటబుల్ మరియు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి యువతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అవగాహనను కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ చైతన్య మరియు ఏవో చిరంజీవి కూడా యువతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి అవగాహనను కల్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీ నిర్వహించి అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు ప్రథమ బహుమతి ని నిహారిక కు ద్వితీయ బహుమతిని నవీన్ కు అందజేసి తర్వాత కళాశాల నుంచి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అందరూ ర్యాలీగా జై భీమ్ జై భారత్ నినాదంతో ర్యాలీని హోరెత్తించారు. ఈ యొక్క కార్యక్రమమును చేయుటకు మరియు సహకరించినందుకు గాను కళాశాల వారికి మై భారత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఏవో చిరంజీవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉష, వివిధ విభాగాల అధిపతులు మానస, సద్దాఫ్, రవళిక, శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది ప్రవీణ్ కుమార్, రేహమతి, యుగేందర్, శివ, గోపీచంద్, రామయ్య, విద్యార్థిని మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని దిగ్విజయం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో, ప్రచార ఆర్భాటం తప్ప

# ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్**

**ఇంటి కోసం పురుగుల మందు తాగిన దళిత మహిళ సునీత కు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. బిఆర్ఎస్**



**మునగాల, ఏప్రిల్16 (మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, చేయని పనులు చేసినట్టుగా అధికారుల చేత అంకెల గారడి చేస్తూ ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా ఎలాంటి లబ్ధి జరగలేదని మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమంతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ చేయని పనులు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటూ అధికారుల చేత సభలు సమావేశాలు పెట్టి అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు,మునగాల మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మండల పరిధిలోని తడువాయి గ్రామానికి చెందిన దళిత మహిళ కోట సునీత కలెక్టర్ సమక్షంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం పేద ప్రజల సొంతింటి కల సహకారం కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు, మండలంలోని పైలట్ గ్రామంగా తాడువాయి గ్రామంలో వందలాది ఇండ్లు మంజూరు చేసిన అధికారులు అన్ని అర్హతలు ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన సునీతకు ఇల్లు మంజూరు చేయడంలో రెండు సంవత్సరాల కాలంగా నిర్లక్ష్యం వహించడం వల్లనే నేడు ఆమె ఆత్మహత్యకు పాల్పడడానికి కారణం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా తక్షణమే దళిత మహిళా సునీతకు మెరుగైన వైద్య సహాయం అందించి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గ్రామంలో గతంలో చోటు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల అవినీతి పైన ప్రత్యేక విచారణ నిర్వహించాలని, ఇంకా గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు నేటికీ ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాలమాజీ పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తాలు తరుగు పేరుతో రైతుల్ని నిలువు దోపిడి

**ప్రజాపాలన సమావేశంలో సిపిఐ(ఎం) ఆందోళన**

**రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**



**నేలకొండపల్లి ఏప్రిల్ 16 మీడియా టుడే**
మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శ్రీకర గార్డెన్లో జరుగుతున్న ప్రజాపాలన మండల స్థాయి సమావేశాన్ని తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) ప్రతినిధి బృందం అడ్డుకుంది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను నిలదీశారు. సమావేశానికి అడ్డుగా కూర్చుని నినందించారు. మండలంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అవసరమైన అన్ని గ్రామాలలో తక్షణమే ఏర్పాటు చేయాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే ప్రభుత్వం తగిన మద్దతు ధరలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. మండలంలో అరకొరగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు, సంబంధిత నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాల పేరుతో కోత విధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా ఎండనక, వాననక రాత్రింబవళ్లు చెమటోడ్చి కష్టపడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పి) రైతన్న దరి చేరడం లేదన్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు గత్యంతరం లేక తమను ఆశ్రయించిన రైతుల ధాన్యం మొక్కజొన్నలకు ధరలు తగ్గించి అందిన కాడికి దండుకుంటూ రైతులను నిలువునముంచుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన అన్ని గ్రామాలలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించిన రైతుల ధాన్యం, మొక్కజొన్నలను ఎటువంటి షరతులు లేకుండా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి తగిన మద్దతు ధరను చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల నవీన్, బొడ్డు మధు, పొన్నం శివరాజు, మంకెనపల్లి నరసింహారావు,సర్పంచులు ఏలూరి రామారావు,బొడ్డు రాంబాబు.తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

**డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 16 :**
రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్- అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ. మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు.
రవాణా శాఖ ఉప కమిషనర్పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు.




**డ్రైవర్లకు సన్మానం:**
రోడ్డు ప్రమాదాలు జరగకుండావాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య,ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలు

## 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు - జిల్లా కలెక్టర్ కే.హైమావతి

**చిగురుమామిడి మండలం రిపోర్టర్, మీడియా టుడే, ఏప్రిల్ 16 :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో మండల స్థాయి సభ నిర్వహించారు. అందులో భాగంగా కొమరవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొమరవెల్లి మండల స్థాయి సభలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల మండల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టిన ప్రజా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల వివరాలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నెల 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించామని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సభను నిర్వహిస్తున్నామని అన్నారు. మే మాసంలో నియోజకవర్గ స్థాయి మరియు జిల్లాస్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతివారం ఒక డిపార్ట్మెంట్ థీమ్ ను తీసుకొని జూన్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని మొదటివారం ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని, తర్వాత హెల్త్ వీక్, ఇప్పుడు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు తప్పకుండా రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలు, డ్రగ్స్ నియంత్రన, రైతు సంక్షేమం, విద్యా కార్యక్రమాలు, క్రీడలు యువజన సంక్షేమం, మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిర్ణీత ప్రణాళిక ప్రకారం 99 రోజులలో నిర్వహిస్తామని తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానం మరియు సేంద్రియ వ్యవసాయం చేసి పాటించి అధిక దిగుబడిని సాధించడంతోపాటు భూమి సారం పెరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో కొత్తగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాత రేషన్ కార్డులలో 37 వేల మంది సభ్యులను చేర్చి ప్రతినెల 6580 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో 11241 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 9954 ఇండ్ల గ్రౌండింగ్ జరిగిందని 204 కోట్ల రూపాయల బిల్లులను చెల్లించడం జరిగిందని కొత్తగా ప్రతి నియోజకవర్గానికి మరొక 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కోసం 22 కోట్ల 83 లక్షల రూపాయలు సబ్జిరీ అందించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు వినియోగించుకున్న లబ్ధిదారులకు 152 కోట్ల రూపాయల విలువైన ఉచిత విద్యుత్ అందించడం జరిగిందనీ, రైతు భరోసా పథకం ద్వారా మూడు లక్షల పదకొండు వేల మంది రైతుల ఖాతాలలో 392 కోట్ల రూపాయలను తాజాగా జమ చేయడం జరిగిందని, 330 కోట్ల




రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణం కు చెల్లించడం జరిగిందని, పేద ప్రజల అభివృద్ధి, రైతుల సంక్షేమ, అభివృద్ధి కోసం 1 వెయ్యి కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీ ల ద్వారా జిల్లాలో ప్రభుత్వం ఖర్చు చేయడం తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొండపాక మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నదని ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల జీవిత బీమా ప్రతి కుటుంబానికి లభిస్తుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ కాలేజీలలో కూడా ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయనున్నదని అదేవిధంగా ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ తో పాటు ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనున్నదని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారి ద్వారా రహదారి భద్రత పై మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సర్పంచులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 99 మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి సమీక్ష సమావేశం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 16**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి డిపిఓ రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో వివిధ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల వివరాలు, ఆర్థిక వ్యయం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో భాగంగా రైతు భరోసా: 10,820 మంది లబ్ధిదారులకు రూ.16.57 కోట్లు, మొత్తం విస్తీర్ణం 27,622 ఎకరాలు రైతు రుణమాఫీ: 4,009 మంది రైతులకు రూ.3,413.42 లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇళ్లు: 294 లబ్ధిదారులకు రూ.379.00 లక్షలు మంజూరు ఉచిత విద్యుత్ (200 యూనిట్లు): 4,739 మంది లబ్ధిదారులు చేయూత పెన్షన్లు: 12,520 మంది లబ్ధిదారులు స్వయం సహాయక సంఘాలు: 123 సంఘాలు వడ్డీ లేని రుణాలు: 1,417.63 లక్షలు, సంఘాలకు రూ.23 కోట్లుఇందిరమ్మ శారీస్: 9,250 పంపిణీ న్యూ రేషన్ కార్డులు: 9,502 దరఖాస్తులు, 3,344 కార్డులు జారీ వరి ధాన్యం సేకరణ (2025–26): 786 మంది రైతుల ఖాతాల్లో రూ.10,83,63,488 జమమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం: 83,217 పని దినాలు, రూ.2.56 కోట్ల వేతనాలు, 680 పనులు చేపట్టినవి సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామస్వామి, ఎమ్మార్వో శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎస్సై రామన్ గౌడ్ పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం సమక్షంలో ప్రజాప్రతినిధులు, 17 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొని మండలంలో నెలకొన్న తీవ్ర సమస్యలను ఎత్తిచూపారు. నూతనంగా మండలం ఏర్పడిన అప్పటినుండి మండలంలో సరైన వైద్యసదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హాస్పిటల్ లేక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిన్నంబావిలో నూతన ఆసుపత్రిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో టీబీ పేషెంట్లు 56 షుగర్ పేషెంట్లు, 730 డెంగీ కేసులు, 23 మలేరియా కేసులు నమోదైనట్లు గుర్తించామని తెలిపారు. ఏపీఓ



ధనుంజయరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని, కూలీలకు కనీస వేతనం రూ.307 చెల్లిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ రైతుల సమస్యలను వివరించారు. రైతు భరోసా 10 820 రైతులకు 16 కోట్ల 57 లక్షల రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు సాగుభూమి 27,622 పంటలకు జమ చేశామన్నారు రైతు బీమా 18 మంది చనిపోగా వారికి నామిని అకౌంట్లో 5 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు అయితే అధికారుల సమాధానాలు సంతృప్తికరంగా లేవని ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచులకు తెలియకుండా డిగ్రీ పూర్తి కాని వ్యక్తులను రైతు సర్వేలకు నియమించడంపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమస్యలపై అధికారులు స్పందించడం లేదని, “ఎప్పుడో ఒకసారి వచ్చి వెళ్లిపోతున్నారు” అంటూ విమర్శలు గుప్పించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించిన సర్పంచులు, వెంటనే కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల విషయానికి వస్తే, 9,250 చీరలు పంపిణీ చేసినట్లు ఏపీఎం తెలిపారు. అయితే మహిళా సంఘాల్లో రూ.7 లక్షల వరకు నిధుల దుర్వినియోగం జరిగినట్లు సర్పంచులు ఆరోపించారు. ఇటీవల ఆడిట్ నిర్వహించగా అవకతవకలు బయటపడ్డాయని పేర్కొన్నారు. ఈ విషయంపై డీఆర్డిఓ, కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఫారెస్ట్ అధికారులు నర్సరీల ద్వారా మొక్కల నాటకం చేపడుతున్నామని, రోడ్ల పక్కన చెట్లు నరికి వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తానికి, చిన్నంబావి మండల సమీక్ష సమావేశం సమస్యల పర్వంగా మారింది. ప్రజల ఆవేదనకు అధికారులు ఎంతవరకు పరిష్కారం చూపుతారో చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామల్ల ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డా. వివేక్ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 16 2026:**
తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ రాజ్యసభ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి డా. వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి ని మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు , సహచర ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎల్పిజి గ్యాస్ ఫైర్ అయినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు



**కోదాడ, ఏప్రిల్ 16 (మీడియా టుడే)**
అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక సిరి అపార్ట్మెంట్ నందు గ్యాస్ ఎల్పీజీ, గ్యాస్ ఫైర్ అయినప్పుడు ఏ విధంగా ఆర్పాలి అపార్ట్మెంట్ వాసులకు అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వంటగదిలో వంట గ్యాస్ లీక్ అయినప్పుడు దానిని ఎలా సేవ్ చేయాలి అనేది మహిళలు ముఖ్యంగా నేర్చుకోవాలని ఆయన అన్నారు. వంట గదిలో వంట చేస్తున్నప్పుడు గ్యాస్ లీకైతే వాసనను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు గారు జి శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ రవి, శ్రీనివాసు, మహిళలు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు మంజూరు చేయాలని వినతి




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 16:**
రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని తాట్లవాయి, ఆల్యానాయక్ తాండాల పాలకవర్గం గురువారం ఎమ్మెల్సీ రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం నుంచి దేవాలయం వరకు సీసీ రోడ్డు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్త డ్రైవింగ్‌తో తప్పిన ప్రమాదం

### స్తంభించిన శాప్ సేవలు...



**మణుగూరు ,ఏప్రిల్ 16(మీడియా టుడే):**
సింగరేణి ,మణుగూరు ఏరియాలోని కొండాపురం భూగర్భ గని లో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఘటనతో ప్రమాదం తృటిలో తప్పింది. ఎంవీ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల గనిలో కీలక సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. రాత్రి షిఫ్ట్‌లో ఓటీ పేరిట విధులకు హాజరైన డ్రైవర్, బంకర్ వద్ద బొగ్గును టిప్పర్‌తో ఓపెన్‌కాస్ట్--2 యార్డ్‌కు తరలించాడు. అయితే ఆన్‌లోడింగ్ అనంతరం లారీ వెనుక లిఫ్ట్‌ను కిందికి దించకుండా నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో యార్డ్ పక్కన ఉన్న ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తెగిపోయింది. సుమారు 50 మీటర్ల మేర కేబుల్ తో పాటుగా పోల్స్ నేలకూలాయి. అదే అజాగ్రత్త కొనసాగడంతో వాహనం గని ప్రాంతానికి చేరే సమయంలో వెకిల్ ట్రాకింగ్ సిస్టమ్ స్థంభాలను ఢీకొట్టి రెండు స్థంభాలు కూలిపోయాయి. చెక్‌పోస్ట్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని కార్మికులు తెలిపారు. ఈ ఘటన వల్ల గనిలో శాప్ సేవలు పూర్తిగా దెబ్బతిని గురువారం మొదటి, రెండో షిఫ్ట్‌లలో పనులు నిలిచిపోయాయి. రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే ప్రాంతంలో హెచ్‌టీ లైన్ ఉండటం. లారీ బకెట్ ఆ లైన్‌కు తగిలి ఉంటే భారీ అగ్ని ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవించేది. గతంలో కూడా హెచ్‌టీ లైన్‌కు లోడర్ తగిలించిన ఘటనలో పవర్ ట్రిప్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. గుర్తింపు కార్మిక సంఘ నాయకుడిగా ఉండటం వల్లనే చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ కార్మికులపై చిన్న తప్పుకే చర్యలు తీసుకునే అధికారులు... ఇలాంటి తీవ్రమైన రక్షణ ఉల్లంఘనలపై ఎందుకు మౌనం పాటిస్తున్నారన్నది సమాధానం లేని ప్రశ్న. రక్షణ నిబంధనలు అందరికీ సమానంగా ఉండాలి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103